# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :273 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: బుధవారం 08-01-2025 | పేజీలు:4 వెల: 2.00


## కమిషనర్ పై కాంగ్రెస్ నేతల దూషణ.. పారిశుధ్య కార్మికుల నిరసన..

తాండూరు : కాంగ్రెస్ పార్టీ నేత మున్సిపల్ కమిషనర్ ను అసభ్యంగా దూషించారని కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం విధులు బహిష్కరించి ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు హబీబ్ లాల సోమవారం మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహా రెడ్డికి ఫోన్ చేశారు. ఆయన ఫోన్ లిఫ్ట్ చేయలేదని మరొకరికి ఫోన్ చేసి కమిషనర్ గురించి అసభ్యంగా మాట్లాడారు. సామాజిక మాధ్యమంలో ఈ వీడియో వైరల్ గా మారింది. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ కార్మికులు ఇవాళ ఉదయం విధులు బహిష్కరించి కార్యాలయం ముందు బైఠాయించారు. కాంగ్రెస్ నేతకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హబీబ్ లాల కమిషనర్ కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, కౌన్సిలర్ సోమశేఖర్ తదితరులు వచ్చి కార్మికులతో మాట్లాడారు. విషయాన్ని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. కమిషనర్, హబీబ్ లాల మధ్య వివాదాన్ని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. దీంతో కార్మికులు శాంతించారు. కాంగ్రెస్ నేత హబీబ్ లాలపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని చెప్పారు.

## త్వరలో లక్ష మంది కూర్చునే స్టేడియం..! సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం




హైదరాబాద్,ప్లానింగ్ వంటి అంశాలపై అధ్యయనం చేస్తారు. 18న సింగపూర్ లో పర్యటించనున్న సీఎం, అక్కడి మల్టీ-యూజ్ స్పోర్ట్స్ ఫెసిలిటీస్, ట్రాఫిక్ నిర్వహణ పద్ధతులు, క్రీడా మైదానాల నిర్వహణపై అవగాహన పెంపొందించుకుంటారు. సింగపూర్‌లో చిన్న దేశంగా ఉన్నప్పటికీ, ఒలింపిక్స్ మెడల్స్ సాధించడంలో తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను పరిశీలిస్తారు. తెలంగాణ రాష్ట్రం క్రీడా రంగంలో కీలకమైన అడుగులు వేయబోతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడాభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తూ, దేశంలోని అత్యంత ఆధునిక స్థాయిలో లక్ష మంది కూర్చునే సామర్థ్యం కలిగిన భారీ స్టేడియాన్ని నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ ఫ్యూచర్‌సిటీలో లేదా మరో ప్రాంతంలో 100 ఎకరాల్లో ఏర్పాటు చేయాలని ప్రాథమికంగా నిర్ణయించారు.

విభిన్న మైదానాలు, ఆధునిక సదుపాయాలు

ఈ స్టేడియంలో అత్యాధునిక సాంకేతికతతో క్రికెట్, ఫుట్‌బాల్ వంటి వివిధ క్రీడలకు అనువైన మైదానాలను రూపొందిస్తారు. రాష్ట్రంలోని క్రీడాకారులకు ప్రపంచ స్థాయి శిక్షణ, మౌలిక సదుపాయాలు అందించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా తెలంగాణను క్రీడల కేంద్రంగా మార్చాలన్నది సీఎం రేవంత్ రెడ్డి దృష్టి.

## కేటీఆర్‌కు హైకోర్టులో ఎదురుదెబ్బ..

హైదరాబాద్,తెలంగాణ హైకోర్టు లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఎదురుదెబ్బ తగిలింది. ఫార్ములా ఈ-కారు రేసు కేసులో ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ ఇటీవల హైకోర్టులో క్వాష్ పిటీషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసుపై హైకోర్టులో విచారణ జరగ్గా తుదితీర్పును ఇవాళ్టికి వాయిదా వేసింది. దీంతో మంగళవారం హైకోర్టు తీర్పునిచ్చింది. ఏసీబీ కేసును కొట్టివేయాలన్నకేటీఆర్ క్వాష్ పిటీషన్ ను కోర్టు కొట్టివేసింది. ప్రభుత్వ వాదనలతో ఏకీంభవించిన హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులనుసైతం ఎత్తివేసింది. చట్టప్రకారం నడుచుకోవాలని, అందరికీ రూల్ ఆఫ్ లా వర్తిస్తుందని హైకోర్టు పేర్కొంది.

కేటీఆర్ అరెస్ట్ పై స్టే నుకూడా హైకోర్టు ఎత్తివేసింది. దీంతో ఏసీబీ అధికారులు కేటీఆర్ ను ఎప్పుడైనా అరెస్టు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో కేటీఆర్ నివాసానికి బీఆర్ఎస్ నేతలు భారీ సంఖ్యలో చేరుకున్నారు. హరీశ్ రావుతో పాటు ఇతర బీఆర్ఎస్ ముఖ్యనేతలు కేటీఆర్ నివాసంకు చేరుకొని తదుపరి కార్యాచరణపై చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. అయితే, హైకోర్టులో చుక్కెదురు కావడంతో కేటీఆర్ సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

ఏసీబీ సోదాలు..

ఫార్ములా ఈ-కారు రేసు కేసులో తెలంగాణ ఏసీబీ దూకుడు పెంచింది. మాదాపూర్ లోని గ్రీన్ కో కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు చేస్తున్నారు. ఫార్ములా ఈ-కారు రేసు వ్యవహారంలో గ్రీన్ కో అనుబంధ సంస్థల ఎలక్టోరల్ బాండ్ల వ్యవహారం తెరపైకి వచ్చిన విషయం తెలిసిందే. 2022 అక్టోబరు 25న ఫార్ములా ఈ-కారు రేసు నిర్వహణకు సంబంధించి ఒప్పంద జరిగింది. అంటే అంతకుముందే గ్రీన్ కో అనుబంధ సంస్థల నుంచి రెండు దఫాలుగా ఎలక్టోరల్ బాండ్ల రూపంలో బీఆర్ఎస్ పార్టీకి 41కోట్ల రూపాయలు జమ చేయడంపై ఏసీబీ దృష్టిసారించింది. ఈ క్రమంలో మంగళవారం ఉదయం నుంచి గ్రీన్ కో కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు జరుపుతున్నారు.



కేటీఆర్ అరెస్టు తప్పదా..?

హైకోర్టు తీర్పు అనుకూలంగా రావడంతో ఏసీబీ అధికారులు ఫార్ములా ఈ - కారు రేసు కేసులో మరింత దూకుడుగా ముందుకెళ్లనున్నారు. ఇవాళే కేటీఆర్ కు ఏసీబీ మరో నోటీసు ఇచ్చే అవకాశం ఉంది. రేపు లేదా ఎల్లుండి విచారణకు పిలుస్తారని సమాచారం. కేటీఆర్ ఈడీ విచారణకు ఇవాళే వెళ్లాల్సి ఉంది. కానీ, హైకోర్టులో క్వాష్ పిటిషన్ ఉంది.. తనకు విచారణకు హాజరయ్యేందుకు సమయం కావాలని ఈడీ అధికారులను కేటీఆర్ కోరారు. దీంతో ఈడీ అధికారులు కేటీఆర్ విజ్ఞప్తికి సుముఖత వ్యక్తం చేశారు. ప్రస్తుతం హైకోర్టులో కేటీఆర్ క్వాష్ పిటీషన్ కొట్టివేయడంతో ఏసీబీతో పాటు ఈడీ అధికారులుసైతం కేటీఆర్ కు నోటీసులు ఇచ్చి రెండుమూడు రోజుల్లోనే విచారణకు రావాలని ఆదేశించే అవకాశాలు లేకపోలేదు. విచారణ సమయంలో కేటీఆర్ ను అరెస్టు చేస్తారన్న వాదన ఉంది. అయితే, హైకోర్టు తీర్పు, తదనంతరం జరుగుతున్న పరిణామాలు బీఆర్ఎస్ శ్రేణులను ఆందోళనకు గురిచేస్తున్నాయి.

## ఇది తుఫేల్ కేసు.. కేటీఆర్ కడిగిన ముత్యంలా బయటకు వస్తారు

హైదరాబాద్: రేవంత్ రెడ్డి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు, అక్రమ కేసులకు భయపడేది లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు (హరీశ్‌రావు) అన్నారు. బ్లాక్‌మెయిల్ రాజకీయాలతో, అక్రమ కేసులతో, అరెస్టులతో తన ప్రభుత్వం తప్పిదాలను కప్పిపుచ్చుకోని.. తమను మానసికంగా బలహీనపరుస్తున్నానని రేవంత్ రెడ్డి అనుకుంటున్నాడు. కానీ తాము మరింత బలంగా పోరాడుతాము తప్ప, మీ అక్రమాలపై, ఆరు గ్యారంటీల అమలుపై ప్రశ్నించడం మాత్రం ఆపేది లేదని చెప్పారు. తీర్పు నేపథ్యంలో నందినగర్‌లోని కేటీఆర్ నివాసం వద్ద పార్టీ నేతలతో కలిసి హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా కేటీఆర్‌పై అక్రమ కేసు నమోదుచేసిందని రాష్ట్ర ప్రజలకు తెలుసు. రైతుబంధు విషయంలో వానాకాలం రైతు బంధు ఎగ్గొట్టి, యాసంగి పంటకు కూడా రూ.15 వేలు కాకుండా రూ.6 వేలు మాత్రమే ఇస్తామని చెప్పి రేవంత్ ప్రభుత్వం ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటున్నదని చెప్పారు. ఏడాది పాలన తర్వాత అన్ని సర్వే రిపోర్టుల్లో ప్రభుత్వం ఫెయిల్ అయిందని, రేవంత్ ఫెయిల్యూర్ సీఎం అనింది. దీంతో కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టి, ప్రజల దృష్టిని మరల్చాలని రేవంత్ రెడ్డి డైవర్షన్‌లో పాలిటిక్స్‌కు ప్రయత్నిస్తున్నారు. 'రేవంత్ రెడ్డి జైల్లో పడడానికి ఈ కేసుకి పొంతనలేదు. రేవంత్ రెడ్డి డబ్బుల కట్టలతో కెమెరాల ముందు దొరికి జైలుకు పోయాడు. కేటీఆర్ మాత్రం తెలంగాణ కోసం, హైదరాబాద్ బ్రాండ్ ఈమేజి కోసం ఫార్ములా ఈ రేస్ తీసుకొచ్చాడు. రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లడం కేటీఆర్ అక్రమ కేసుకి పోల్చడం అంటే మోకాలికి.. బోడి గుండుకి ముడి వేయడమే. ఎన్ని రకాల కేసులు పెట్టిన మీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడంపై వెనక్కి వెళ్లండి. ఎన్ని కేసులు పెట్టినా నువ్వు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసేదాకా నీ వెంట పడతాం. అక్రమ కేసులతోనూ, అరెస్టులతోనూ మమ్మల్ని బలహీనపరచాలన్న రేవంత్ రెడ్డి కుట్ర చెల్లదు. ఎన్ని రకాల కేసులు పెట్టినా రేవంత్ రెడ్డిని వదిలిపెట్టం. ఈరోజు హైకోర్టులో ఇచ్చిన తీర్పు కేసులో అవినీతి నిరూపించబడలేదు. కేసులో అవినీతి ఉందని శిక్ష వేసిన తీర్పు కాదు. ప్రభుత్వం అవినీతి జరిగింది అని చెప్పినప్పుడు.. విచారణ చేసుకోమని కోర్టు చెప్పింది. గతంలో కేటీఆర్ కూడా విచారణకు సిద్ధమని చెప్పారు. ఈ అంశంలో సుప్రీంకోర్టుకు వెళ్లాలా అనే అంశంపై మా లీగల్ సెల్ నిర్ణయించబడుతుంది. తీర్పు కాపీని పూర్తిగా చదివిన తర్వాత లీగల్ సెల్ సలహా మేరకు హైకోర్టు తదుపరి కార్యాచరణ చేపడతాం. నిన్న ఏసీబీ దగ్గరికి కూడా విచారణ ఎదుర్కోవడానికి కేటీఆర్ వెళ్లారు. 9వ తేదీన కూడా ఇచ్చిన నోటీసు మేరకు విచారణకు వెళ్తారు. నిన్న కూడా 45 నిమిషాలు ఆపినా కేటీఆర్ ఓపిగ్గా వేచి చూశారు. విచారణను కచ్చితంగా ఎదుర్కొంటాం. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ని పెంచడం కోసమే కేటీఆర్ ఫార్ములా-ఈ ని హైదరాబాద్‌కి తెచ్చారు. ఇదే రేసును తమ రాష్ట్రాలకు నగరాలకు తీసుకురావడానికి అనేక రాష్ట్రాలు పోటీపడ్డాయి ఒక్క రూపాయి కూడా చేతులు మారినప్పుడు అవినీతి ఎట్లా జరుగుతుంది. రేవంత్ రెడ్డి తప్పిదాలను, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను అడుగడుగునా ప్రశ్నించినందుకే కేటీఆర్‌పై ఈ కేసు పెట్టారు. అటెన్షన్ డైవర్షన్ కోసమే రేవంత్



రెడ్డి ప్రయత్నం చేస్తున్నారు. రైతుబంధు ఎగగొట్టడం వల్ల ప్రభుత్వం ప్రజల నుంచి తీవ్రమైన వ్యతిరేకత కలిగింది. అన్ని సర్వే రిపోర్టులు రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా వస్తున్నాయి. అందుకే మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై అక్రమ కేసు పెట్టి అటెన్షన్ డైవర్షన్ కోసం రేవంత్ రెడ్డి దాడి చేస్తున్నారు. భవిష్యత్తులోనూ తమలాంటి నాయకులపై కేసులు పెడతారని మాకు తెలుసు. ఎన్నో పోరాటాలతోనే త్యాగాలతో తెలంగాణ తెచ్చుకున్నాం. తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్‌కు ముఖ్యం. రేవంత్ రెడ్ని కూడా ఫార్ములా-ఈ కంపెనీ ప్రతినిధి కలిసినా ఇప్పటిదాకా బయట పెట్టలేదు. రైతు భరోసాను తగ్గించి ప్రజలకు ఇస్తున్నందుకు.. వారి నుంచి వచ్చే వ్యతిరేకతను డైవర్ట్ చేయడానికే ప్రభుత్వం ఈ కేసు పెట్టింది. ఇది కేవలం కక్ష సాధింపు చర్య మాత్రమే. ఎన్ని రకాల కేసులు పెట్టినా, ఎన్ని కక్ష సాధింపు చర్యలకు పాల్పడినా తెలంగాణ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటాం. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా మేమెప్పుడూ తెలంగాణ ప్రజల పక్షమే. కేటీఆర్‌పై పెట్టిన కేసులు కానీ, పార్టీ నేతలపై పెడుతున్న కేసులను కానీ పార్టీ ఎదుర్కొంటుంది. కేటీఆర్ కడిగిన ముత్యంల బయటకి వస్తారు. ఎలాంటి తప్పు చేయలేదన్న ధైర్యం ఉంది కాబట్టి విచారణకి వెళ్తాం. మాకు అధికారులపై, కోర్టులపై విశ్వాసం ఉంది. కానీ రేవంత్ రెడ్డి పైన లేదు. కోర్టులో వచ్చిన తీర్పు పైన కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కానీ విచారణ మాత్రమే చేయమని హైకోర్టు చెప్పింది. విచారణ ప్రారంభం కాకముందే తప్పు జరిగిన కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారు. కొంతమంది హైకోర్టును తప్పుగా వక్రీకరిస్తున్నారు. కేటీఆర్‌పై పెట్టిన కేసు తుఫేల్ కేసు. కోర్టుల్లో నిలబడదు. కేటీఆర్‌ను అరెస్టు చేస్తే చేస్కోనివ్వండి. కోర్టులోనే తేల్చుకుంటాం. అక్రమ అరెస్టులకు మేము భయపడే వాళ్లం కాదు. సమైక్య రాష్ట్రంలో ఆంధ్ర పాలకుల పైన చిచ్చరపిడుగుల్లా పోరాడిన చరిత్ర మాది. గతంలో అరెస్టయి కేటీఆర్ వరంగల్ జైల్లో ఉన్నారు. గ్రీన్‌కోకి రూపాయి లబ్ధి పొందినప్పుడు వారు ఎందుకు మాకు తిరిగి డబ్బులు ఇస్తారు. అదే గ్రీన్‌కో కంపెనీ ఫార్ములా-ఈ రేసు నిర్వహణలో భారీగా నష్టపోయింది ఇలాంటి పరిస్థితుల్లో వారి నుంచి డబ్బులు వచ్చాయనడం అర్థరహితం' అని హరీశ్ రావు అన్నారు.

## ఫార్ములా-ఈ కార్ రేసులో ఒక్క రూపాయి కూడా అవినీతి జరగలేదు



హైదరాబాద్ : ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో ఒక్క రూపాయి కూడా అవినీతి జరగలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కేటీఆర్‌ను అందులో ఇరికించేందుకు ప్రయత్నిస్తుందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజంగా కేటీఆర్ తప్పు చేసి ఉంటే ఎలాంటి శిక్షను భరించేందుకైనా సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కేసుకు సంబంధించి న్యాయపరంగా పోరాడుదామని కేటీఆర్ చెప్పారు. త్వరలోనే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు కోసం ఉద్యమించాలని కేటీఆర్ సూచించారు. కేటీఆర్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు. కాగా, ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో తనపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును కొట్టివేయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. ఈ వ్యహారంలో ఇప్పటికే ఇరు పక్షాల వాదనలు విన్న రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం క్వాష్ పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది. అరెస్టు చేయకుండా గతంలో ఇచ్చిన మధ్యతంర ఉత్తర్వులను ఉపసంహరించుకున్నది. ఈ నేపథ్యంలో హైకోర్టు తీర్పుపై కేటీఆర్ సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో ఉన్నారు. దీనిపై నందినగర్‌లోని తన నివాసంలో తన లీగల్ టీమ్‌లో చర్చిస్తున్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రులతో సమాలోచనలు చేస్తున్నారు. కాగా, క్వాష్ పిటన్‌ను హైకోర్టు కొట్టివేయడంతో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నందీనగర్‌లోని కేటీఆర్ నివాసానికి పెద్ద సంఖ్యలో చేరుకుంటున్నారు.

## గురుకులంలో మరోసారి ఫుడ్ పాయిజన్...

హైదరాబాద్ : రాష్ట్రంలోని గురుకులాల్లో ఫుడ్ పాయిజన్(ఆహార విషం) పరంపర కొనసాగుతూనే ఉంది. సీఎం, మంత్రులు గురుకులాల బాట పట్టినా విద్యార్థుల హాస్టల్స్‌లో ఎలాంటి మార్పులు రావడం లేదు. రోజు రోజుకు విద్యార్థులు అనారోగ్యం బారిన పడుతూ పిట్టల్లా రాలిపోతున్నారు. తాజాగా కరీంనగర్ పట్టణం శర్మ నగర్‌లోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో(గురుకుల పాఠశాల) 23 మంది విద్యార్థులు అస్వస్థతకు చేరుకున్నారు. రాత్రి 12గంటలకు విద్యార్థులు వాంతులు తీసుకోవడంతో 19 మందిని పాఠశాల సిబ్బంది ప్రభుత్వ హాస్పిటల్‌కు. కాగా, రాష్ట్రంలోని గురుకుల, ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల ఫుడ్ పాయిజన్ ??కేసులు రోజురోజుకు పెరుగుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యంతోనే ఘటనలు చోటు చేసుకుంటున్నాయని పిల్లల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మెస్‌చార్జీలు పెంచి, నాణ్యమైన భోజనం పెడుతున్నాక కూడా విద్యార్థులు ఎందుకు దవాఖానల పాలవుతున్నారో ప్రభుత్వం చెప్పాలని



నిలదీస్తున్నారు. బీఆర్ఎస్ పాలనలో ఓ వెలుగు వెలిగిన గురుకులాలు కాంగ్రెస్ పాలనలో మృత్యు కుహరాలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు.

## కేటీఆర్‌పై మండిపడ్డ వెంకట్...విదేశాలకు పారిపోయే ఛాన్స్




హైదరాబాద్,ఫార్ములా ఈ కారు రేసు కేసులో విపక్షం బీఆర్ఎస్‌పై అధికార పార్టీ మాటల దాడి తీవ్రతరం చేసింది. మాజీ మంత్రి కేటీఆర్ ఇతర దేశాలకు పారిపోయే అవకాశం ఉందన్నారు కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్. వెంటనే కేటీఆర్ పాస్ పోర్టును ఏసీబీ సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. కేటీఆర్ తప్పు చేయకపోతే ఆయనకు లీగల్ టీమ్ ఎందుకు రాలేదో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఒక్కసారి ఆలోచించుకోవాలన్నారు వెంకట్. దొంగలకు అండగా నిలుస్తారా? ప్రజలకు అండగా ఉంటారా? మీరు తేల్చుకోవాలన్నా రు. కేటీఆర్‌కు కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, ఏమి తప్పు చేయకపోతే విచారణకు ఎందుకు హాజరు కాలేదని మండిపడ్డారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే విచారణకు పోలేదన్నారు. బాధ్యత గల శాసనసభ్యునిగా తప్పు చేయలేదని ప్రూవ్ చేసుకోవాలన్నారు. మీ అవినీతిలో 55కోట్లు చిన్నవే కావొచ్చని, కానీ ప్రజల సొమ్ము దోచుకుంటే వదిలే ప్రసక్తే లేదన్నారు. తప్పు చేస్తే ఎవరినైనా ప్రభుత్వం వదిలి పెట్టదని కాసింత ఘాటుగా వ్యాఖ్యానించారు. రూ. 55 కోట్లు ప్రజల సొమ్ము ప్రభుత్వ ఆస్తి అని, దోచుకున్న ప్రజల సొమ్మును ప్రజలకు పంచిపెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అరెస్ట్ చేస్తే జైలుకి వెళ్లి ట్రిమ్ అయి వస్తానని చెప్పిన కేటీఆర్, ఎందుకు వెనక్కి తగ్గారని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఫార్ములా ఈ కారు రేసు వ్యవహారంలో వివిధ సందర్భాల్లో కేటీఆర్ మాట్లాడిన వీడియోలు బయటపెట్టారు. 80 వేల పుస్తకాలు చదివామని చెప్పిన కేటీఆర్, ఆ జ్ఞానమంతా ఇప్పుడు ఏమైందని మండిపడ్డారు.

### కర్ణాటకలో రెండు హెచ్ఎంపీవీ కేసులతో ఏపీ అప్రమత్తం

అమరావతి : కర్ణాటకలో రెండు హెచ్ఎంపీవీ (HMPV-హ్యూమన్ మెటాన్యుమో వైరస్) కేసులు వెలుగు చూడడంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమయ్యింది. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వైరస్‌పై ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. వైరస్ పట్ల రాష్ట్రానికి ఏ ప్రమాదం లేదని ఐసీఎంఆర్‌ఏ స్పష్టం చేసిందన్నారు. కొత్త వైరస్‌పై అధికారులతో నిర్వహించిన సమీక్ష అనంతరం మీడియాతో మాట్లాడారు. నిరంతం నాలుగురోజులుగా సమీక్షలు నిర్వహిస్తున్నామని, అన్ని జిల్లాలో వైద్య సిబ్బంది అలెర్ట్ చేశామని పేర్కొన్నారు. కేంద్రంతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ సలహాలు, సూచనలు తీసుకుంటున్నామని తెలిపారు. వైద్య అధికారుతో బృందాలను ఏర్పాటు చేశామని వివరించారు.

## సీఎం పేరు తెల్వనోడు యాంకర్ అవుతాడా..



హైదరాబాద్: తెలుగు మహా సభల్లో సీఎం రేవంత్ రెడ్డి పేరు మర్చిపోయిన యాంకర్ బాలాదిత్యపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రి ఎవరో తెలవని వాళ్లు యాంకర్ అవుతారా అంటూ మండిపడ్డారు. తెలుగు మహాసభలు పెట్టిన వారికి బుద్ధి లేదా, అసలు ఆ సభలు పెట్టింది ఎవరంటూ ఫైరయ్యారు. ఎంపీగా ఉన్న నేనే పేపర్లలో రాసుకుని చదువుతున్నా.. ఒక ముఖ్యమంత్రి వస్తున్నప్పుడు ఏ సీఎం వస్తున్నాడో తెలియకుండా యాంకర్ చదువుతడా అని. ముఖ్యమంత్రి పేరు చెప్పకపోవడం వెనుక ఏదో కుట్ర ప్రతిపాదన.

అసలేం జరిగిందంటే..

హైదరాబాద్ హైటెక్స్‌లోని హెచ్ఐసీసీలో జరుగుతున్న ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలకు సీఎం రేవంత్ రెడ్డి శనివారం షాక్. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డిని హోస్ట్‌గా వ్యవహరిస్తున్న సినీ నటుడు బాలాదిత్య ఆహ్వానించారు. అప్పుడు మన ప్రియతమ నాయకులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ కిరణ్‌కుమార్ గారు అంటూ ఉచ్ఛరించాడు. యాంకర్ నోటి నుంచి సీఎం కిరణ్‌కుమార్ అని రావడంతో సభ కింద ఉన్నవారంతా ఒక్కసారిగా కేకలు వేశారు. దీంతో తాను చేసిన తప్పును యాంకర్ గ్రహించాడు. ఆ వెంటనే తన తల పట్టుకుని స్టేజిపై నుంచి పక్కకు వెళ్లిపోయాడు. ఆ తర్వాత మళ్లీ వచ్చి తన క్షమాపణలు చెప్పాడు. సీఎం రేవంత్ రెడ్డి అంటూ ఉచ్ఛరించాడు.

## సంపాదకీయం

**బుధవారం 08-01-2025**

# ఎదురుదాడి రాజకీయాలు !

తెలంగాణలో అధికారం కోల్పోయిన బిఆర్ఎస్‌కు ఇప్పుడు ఎదురుదాడి రాజకీయాలు తప్ప మరోటి కానరావడం లేదు. ఎపిలో కూడా జగన్ ఇదే తరహాలో విమర్శలకు దిగుతున్నారు. అధికారం కోల్పోయిన జగన్, కెసిఆర్ ఇద్దరు కూడా ఇప్పుడు తమ అవినీతి బయటపడకుండా, కేసులు ముందుకు రాకుండా తంటాలు పడుతున్నారు. అయితే ఇవేవీ ఆగే సూచనలు కనిపించడం లేదు. ఈ లోపు ఈ ఫార్ములా కార్ రేస్ కేటిఆర్‌కు ఉచ్చు బిగిస్తోంది. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణను అప్పులకుప్పగా చేసి పోయారు. అప్పులకు వడ్డీలు కట్టుకునే దుస్థితి ఇప్పుడు కాంగంరెస్‌కు చుట్టుకుంది. రైతుబంధు పేరుతో వేలకోట్లు దోచిపెట్టారు. ధరణి పేరుతో భూములన్నీ మాయం చేశారు. కాళేశ్వరంతో ప్రజాధనం వృధా చేశారు. ఇవన్నీ కూడా కళ్ల ముందు కనిపిస్తున్నాయి. కానీ ఇప్పుడు వాటిని వదిలి ఎదురుదాడి చేయడం, విమర్శలు చేయడం అలవాటుగా చేసుకున్నారు. బిసిల గురించి కవిత తదితరులంతా గగ్గోలు పెడుతున్న తీరు ప్రజల్లో అసహ్యం కలిగిస్తోంది. పదేళ్ల పాలనలో సర్వ వ్యవస్థలను భ్రష్టు పట్టించిన బిఆర్ఎస్ కుటుంబం ఇప్పుడు నీతి వాక్యాలు వల్లిస్తోంది. హాస్టళ్ల గురించి మాట్లాడు తున్నారు. హాస్టళ్లు బాగు చేసివుంటే ఇప్పుడే ఎందుకు సమస్యలు వచ్చి పడ్డాయో బిఆర్ఎస్ నేతలు చెప్పాలి. ప్రాజెక్టులను పూర్తి చేస్తే నీటి సమస్యలు ఎందుకు వస్తున్నాయో కెసిఆర్ కుటుంబం చెప్పాలి. ఇప్పటికే పార్టీలో ఉన్న అనేకమంది నేతలు ఇక లాభం లేదని పక్కచూపులు చూస్తున్నారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండడంతో ప్రభుత్వానికి కూడా పెద్దగా కార్యక్రమాలు చేపట్టే వీలు లేకుండా పోయింది. అసెంబ్లీలో కెటిఆర్, హరీష్ రావులు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడి పరువు పోగొట్టుకుంటున్నారు. గతంలో విపక్ష కాంగ్రెస్‌కు అసలు మాట్లాడే అవకాశం ఇవ్వలేదన్నది మరచి పోయారు. ఇకపోతే ఇప్పుడు బిఆర్ఎస్‌ను బొందపెట్టడమే లక్ష్యంగ కాంగ్రెస్ బిజెపిలు పావులు కదుపుతున్నాయి. ఎందుకంటే ఇప్పటికే అనేకమంది బిఆర్ఎస్‌ను వీడి అధికార కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఎమ్మెల్యేలు కొందరు జారుకున్నారు. కెసిఆర్ కుటుంబ అవినీతిపై చర్చిస్తున్నారు. ఈ కార్ రేసింగ్‌లో ఇడి విచారణను కెటిఆర్ ఎదుర్కోవాల్సి ఉంది. అధికారంలో లేకున్నా ఎపిలో విపక్షంగా టిడిపి ఉన్నా బలంగా నిలబడి తిరిగి అధికారం దక్కించుకుంది. పదేళ్లు అధికారంలో ఉన్నా కుటుంబ పాలన వల్ల బిఆర్ఎస్ అధికారం కోల్పోయింది. అనేక అక్రమాలను మూటకట్టుకుంది. అవే ఇప్పుడు యమపాశాలై వెన్నాడు తున్నాయి. ఓటమి తరవాత ఇక్కడ బిఆర్ఎస్, ఎపిలో వైసిపి ఒకే తరహా డ్రామాలు ఆడుతున్నాయి. ఎమ్మెల్యేలను లేదా ఎంపిలను లేదా క్షేత్రస్థాయిలో క్యాడర్‌ను చేర్చుకోవడంలో తెలంగాణలో పోటీ కేవలం కాంగ్రెస్, బిజెపిల మధ్యనే ఉంది. ఈ రెండు పార్టీలు ఆధిపత్యం లక్ష్యంగా పెట్టుకుని పోరాడుతున్నాయి. దీంతో విపక్ష బిఆర్ఎస్‌లో చేరేందుకు ఎవరు కూడా ముందుకు రావడం లేదు. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ ఇంతగా ప్రజల్లో ఆదరణ కోల్పోవడం కేవలం బిఆర్ఎస్‌లో మాత్రమే కనిపిస్తోంది. ఈ క్రమంలో వచ్చే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ అత్యధిక సర్పంచ్ సీట్లు గెలిస్తేనే.రాజకీయంగా నిలుస్తుంది. అందుకే మైండ్ గేమ్ ఆడుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా బీఆర్ఎస్ చతికిల బడటం, కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న ప్రచారం, ఎమ్మెల్సీ కవిత మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లడం, ముఖ్యనేతలు అనుకున్న వారంతా కారు దిగి హస్తం పార్టీలోకో, బీజేపీ గూటికో చేరడం వంటి పరిణామాలతో గులాబీ పార్టీ ఉక్కిరి బిక్కిరి అవుతోంది. దీంతో పార్టీ క్యాడర్లో జోష్ నింపేందుకు కేసీఆర్ రంగంలోకి దిగాలని కోరుకుంటున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో కీలకంగా వ్యవహరిస్తారని అంతా అనుకున్నారు. కానీ అలాంటిదేమీ జరగలేదు. అసెంబ్లీ ద్వారా వచ్చిన అవకాశాన్ని కెసిఆర్ వదులుకున్నారు. రైతుల పార్టీ బీఆర్ఎస్ అని చెప్పేందుకు రైతుబంధు గురించి మాట్లాడుతున్నారు. కానీ అప్పనంగా ఖజానాను దోచిపెట్టి, అప్పులు చేసిన విషయాన్ని ఒపపుకోవడం లేదు. బీఆర్ఎస్ పార్టీతోనే రైతులకు లాభం జరుగుతుందని కెసిఆర్ ఎన్నికల ముందు యాత్ర ద్వారా చెప్పే ప్రయత్నం చేసినా ఫలితం దక్కలేదు. ఇప్పటికిప్పుడు బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. కాంగ్రెస్ పార్టీ గెలుపు అంతా సీఎం రేవంత్ రెడ్డి తన భుజాల మీద వేసుకుని 8 ఎంపి స్థానాలు గెలుచుకున్నారు. బిఆర్ఎస్‌ను పూర్తిగా దెబ్బతీసేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. అందుకే కాళేశ్వరం విచారణ సాగుతోంది. ఈ కార్ రేసింగ్‌లో ఇడి కూడా రంగంలోకి దిగింది. ఈ క్రమంలో గులాబీ పార్టీని నిలుపుకునేందుకు మాజీ సీఎం ఆ పార్టీ అధినేత కేసీఆర్ రంగంలోకి దిగుతారని అనుకుంటున్నా.. ఆయన సైలెంట్‌గా ఉన్నారు. ప్రత్యర్థి పార్టీ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారంటూ కాంగ్రెస్ మంత్రులు వ్యాఖ్యలు చేస్తున్నారు. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని బిజపి, బిఆర్ఎస్‌లు ప్రచారం చేస్తున్నా అది పెద్దగా ప్రజలు పట్టించుకునే స్థియిలో లేదు. స్థానిక ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పార్టీ ఉనికి కోల్పోతుందని జోస్యం చెబుతోంది. అయితే ఈ మూడు పార్టీలు తమదైన శైలిలో మానసిక యుద్దానికి తెర లేపాయి. ఎపిలో జగన్ ప్రభుత్వంలో బియ్యం కుంభకోణం కలకలం రేపుతోంది. పేదల బియ్యాన్ని అప్పనంగా బొక్కారు. అప్పులుచేసి వ్యవస్థలను భ్రష్టు పట్టించారు. ఇలాంటి నేతల కారణంగా ఆయా రాష్ట్రాలు దివాళా తీస్తున్నాయి.

# మళ్లీ మాస్క్ వచ్చేసింది.. నిర్లక్ష్యం వద్దు!



చైనా ,ప్రస్తుతం చైనా దేశాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్న వైరస్ క్రమంగా ఇండియాతోపలు పలు దేశాల్లోతన ఉనికిని చాటుకుంటోంది. కేసుల సంఖ్య పెరుగుతూ ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మలేషియా ఆరోగ్య మంత్రిత్వ శాఖ కూడా ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుతానికి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భారత్ ఆరోగ్య అధికారులు నొక్కి చెప్పారు. అలా ప్రకటించారో లేదో ఇలా హెచ్ఎంపీవీ వైరస్ తొలి కేసు కర్ణాటక రాజధాని బెంగళూరులో నమోదైంది. ఈవైరస్ బారిన శిశువుకు వైద్యం చేస్తుండగానే మరో చిన్నారికి కూడా ఇలా మూడు కేసులు నమోదు కావడంతో దేశంలో అందోళన మొదలైంది.

\- కొత్తది కాదు

మనదేశంలో విస్తరించకుండా ఉండాలేంటే ఏం చేయాలి? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. %ఎవీ్పం% వైరస్ కొత్తతేదీ కాదు. న్యుమోవిరిడే కుటుంబానికి చెందిన మెటాప్న్యూమోవైరస్ ఒక సాధారణ శ్వాసకోశ వైరస్. శ్వాసకోశ ఇన్ఫెక్షన్ అంటే జలుబుకు కారణమవుతుంది. శీతాకాలంలో సాధారణంగా వచ్చే జలుబు..శ్వాసకోశ సిన్సిటియల్ వైరస్, ఫ్లూ లాంటిదే అంటున్నారు వైద్యులు. సరైన సమయంలో చికిత్స తీసుకుంటే సరిపోతుంది.

టీకా లేదు

అయితే ప్రస్తుతానికి దీనికి టీకా అందుబాటులో లేదు కనుక కొన్ని కచ్చితమైన జాగ్రత్తలు తీసుకోవాల్సిందే. ఈ వైరస్ వ్యాప్తిని అడ్డుకునేందుకు మాస్క్ శానిటైజేషన్, హ్యాండ్ వాష్, సామాజికి దూరం చాలా ముఖ్యం. 20 సెకన్ల పాటు సబ్బు నీటితో తరచుగా చేతులు కడుక్కోవాలి. అనారోగ్యంతో ఉన్న వ్యక్తులతో దూరాన్ని పాటించాలి. వైరస్‌బారిన పడిన వారు సెల్ఫ్ ఐసోలేషన్ పాటించడం ఉత్తమం.

ఎలా వ్యాపిస్తుంది

సోకిన వ్యక్తిదగ్గినప్పుడు లేదా తుమ్మినప్పుడు వచ్చే తుంపరల ద్వారా వ్యాపిస్తుంది. వైరస్-కలుషితమైన వాతావరణాలకు గురికావడం వల్ల కూడా ఇన్ఫెక్షన్ వ్యాప్తి చెందుతుంది.

-మాస్కే మంత్రం!
-మాస్క్ కచ్చితంగా ధరించాలి
-చేతులను శుభ్రంగా కడుక్కోవాలి.
-సామాజిక దూరాన్ని పాటించాలి.
-పదే పదే కళ్ళు, ముక్కు , నోటిని తాకడం మానువాలి.
-అనారోగ్యంగా అనిపిస్తే లేదా దగ్గు, గొంతు నొప్పి లేదా జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే, చికిత్స తీసుకోవాలి.
-వైరస్ ఇతరులకు వ్యాపించకుండా ఉండేందుకు ఇంట్లోనే ఉండాలి
-డోర్ నాబ్‌లు, లైట్ స్విచ్‌లు , స్మార్ట్‌ఫోన్‌లు వంటి కలుషితమైన ఉపరితలాలను క్రమం తప్పకుండా శానిటైజ్ చేయాలి.
-అనారోగ్యం సంకేతాలను చూపించే వ్యక్తుల నుండి సురక్షితమైన దూరం పాటించాలి.
-ఈ వైరస్ ఎక్కువగా, పిల్లలు, వృద్ధుల్లో కనిపిస్తోంది కనుక వీరి పట్ల మిగిలిన కుటుంబ సభ్యులు అప్రమత్తంగా ఉండాలి.
-వేడి నీటిని తాగుతూ, ఆహార పదార్థాలను వేడి వేడిగా తింటూ ఉండాలి.
-బయటి ఫుడ్‌కు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది.
-రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారాన్ని తీసుకోవాలి.

హెచ్ఎంపీవీ లక్షణాలు

దగ్గు, జ్వరం. జలుబు,
గొంతు నొప్పి, ఊపిరి ఆడకపోవడం
ఎగువ శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్, కొన్నిసార్లు న్యుమోనియా, ఆస్తమా వంటి ఇతర శ్వాసకోశ వ్యాధులకు దారితీస్తుంది.
లక్షణాలు మరింత ముదిరితే క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ గా మారవచ్చు.

# పోరాటాలు, ప్రతిఘటనల రంగస్థలం

న్యూఢిల్లీ,ముగిసిపోయిన 2024వ సంవత్సరం జాతీయంగానూ అంతర్జాతీయంగానూ అత్యంత కల్లోలితంగా సాగింది. భారత దేశంలోనైతే అయోధ్యలోని కొత్తగా నిర్మించిన అసంపూర్ణ రామాలయంలో ప్రభుత్వ ప్రాయోజిత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంతో ఈ ఏడాది మొదలైంది. హిందూ రాజ్య శకం మొదలైందని బిజెపి నేతలు ఇచ్చిన సంకేతమది. దీన్ని వెంట వెంటనే ప్రతిపక్ష నాయకులపై కేంద్ర దర్యాప్తు సంస్థలు వివిధ రకాల దాడులు చేశాయి. ఇద్దరు ముఖ్యమంత్రులను అరెస్టు చేశాయి.కీలకమైన 18వ లోక్‌సభ ఎన్నికలకు రంగం సిద్ధం చేయబడింది. బిజెపి, ఆరెస్సెస్‌లు వారి అనుంగు అనుచరులు ఒకవైపు, ఇండియా వేదిక పార్టీలు మరోవైపుగా బరి గీయబడింది. ఫలితాలు బిజెపికి ఎదురుదెబ్బగా మారాయి. 400 సీట్లపైన తెచ్చుకుంటామన్న బిజెపికి మెజార్టీకన్నా తక్కువగా 240 స్థానాలు మాత్రమే వచ్చాయి.మూడోసారి నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన రాజకీయ పరిస్థితిని ఇలా క్రోడీకరించవచ్చు: మోడీ సర్కారు హిందూత్వ కార్పొరేట్ ఎజెండాతో ముందుకు పోవాలని గట్టి పట్టుదలతో వుంది. నయా ఉదారవాద విధానాలనే కొనసాగించడం వల్ల ప్రజలపై భారాలు గుమ్మరించ బడుతున్నాయి. ధరల పెరుగుదల, నిరుద్యోగం, గ్రామీణ పట్టణ ప్రాంతాలలో పేదల బాధావేదనలు%౫%ప్రతిపక్షం బలోపేతమైన కారణంగా హిందూత్వ నిరంకుశ శక్తులకు మరింత విస్తృతమైన ప్రతిఘటన పెంచేందుకు అవకాశం ఏర్పడింది.

అవే ప్రమాద పోకడలు

పార్లమెంటులో బిజెపి బలహీన పడిందంటే అర్థం ప్రభుత్వం అధికారం చలాయించడంలో ప్రమాదకర స్వభావం తగ్గిపోతుందని కాదు. ప్రభుత్వ వ్యవస్థలను చేజిక్కించుకోవడం ద్వారా అన్ని రంగాల్లో అంటే విద్యా సామాజిక సాంస్కృతిక రంగాలలో హిందూత్వ భావజాలాన్ని జొప్పించే పని కొనసాగుతున్నది. ప్రజలలో సమాజంలో ముస్లిములపై రెచ్చగొట్టే తరహాలో ముస్లిం వ్యతిరేక ప్రచారంతో చిచ్చు పెట్టి శాశ్వత మత విభజన తీసుకురావాలనే ప్రయత్నం నిరంతరాయంగా సాగిపోతున్నది. సంబాల్, అజ్మీర్ మసీదుల కింద సర్వే చేసి గుళ్లను కనిపెట్టాలనే డిమాండు ఈ వ్యూహంలో భాగమే. ఇదొక ప్రమాదం. వామపక్ష ప్రజాస్వామిక శక్తులు మరింత మహత్తరమైన సంకల్పంతో ఎదుర్కోవాలి. సైద్ధాంతిక పోరాటం సాగించాలి.2024లో మత శక్తులు కార్పొరేట్ల కూటమి మరింత విస్తరించింది. మోడీ ప్రభుత్వానికి అత్యంత ఇష్టులైన బడా పెట్టుబడిదారులు ఇతోధికంగా సంపదలను పోగేసుకున్నారు. అత్యధిక లాభాలు గుంజారు. వీరిలో అయిదుగురు కార్పొరేట్లు అంబానీ, అదానీ, టాటా, బిర్లా, భారతి మిట్టల్ ద్రవ్యేతర కార్పొరేట్ రంగ ఆస్తులలో అయిదో వంతు స్వంతం చేసుకున్నారు. మోడీ ప్రభుత్వ మూడో దఫా పాలనలో ప్రైవేటీకరణ మరింత దూకుడు పెరిగింది. విద్యుత్ పంపిణీ రంగంలో డిస్కామ్‌లు ప్రైవేటు పరం చేయబడ్డాయి. కేంద్రపాలిత ప్రాంతమైన చండీగఢ్‌లో లాభాలతో నడిచే ఒక డిస్కమ్‌ను అమ్మి ప్రైవేటు పరం చేయడానికి వ్యతిరేకంగా భారీ పోరాటం నడుస్తున్నది. మరో లాభదాయకమైన ప్రభుత్వ రంగ సంస్థ ఫెర్రో స్క్రాప్ నిగమ్ లిమిటెడ్ కూడా అటూ ఇటుగా వుంది.

ప్రతిఘటనలు కూడా

ఈ విధానాలు గానీ ప్రజలపై వాటి ప్రభావాలు గానీ ఏ సవాళ్లు లేకుండా నల్లేరు మీద బండిలా నడిచిపోవడం లేదు. శ్రామిక ప్రజల్లో భిన్న తరగతులు ఈ కాలంలో అనేక పోరాటాలు చేశారు. అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన పథకం వంటి స్కీమ్ వర్కర్ల సమ్మెలు, పోరాటాలు వీటిలో చాలా విస్తృతమైనవి. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అత్యంత సుదీర్ఘంగా చేస్తున్న పోరాటం కొనసాగుతూనే వుంది. రంగాలవారీగా చూస్తే విద్యుత్, బొగ్గు, తంతి తపాలా, బ్యాంకులు బీమా ఉద్యోగులు సమ్మెలు చేశారు. తమిళనాడులోని కాంచీపురంలో శాంసంగ్ కార్మికులు 37 రోజుల పాటు సాగించిన సమ్మె అత్యంత ప్రముఖమైంది. ఈ బహుళజాతి సంస్థ కార్మికులు యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కు కోసం జయప్రదంగా పోరాటం నడిపి విజయం సాధించారు.కేంద్ర కార్మిక సంఘాలు (సిటియులు), సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) ఉమ్మడిగా పెద్ద ఎత్తున ఉమ్మడి కార్యాచరణలు నడిపాయి. మహిళలపై తీవ్రమవుతున్న నేరాలు అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాటాలు జరిగాయి. లోప భూయిష్టమైన పోటీ పరీక్షలు, ప్రశ్నా పత్రాల లీకేజీలకు వ్యతిరేకంగా కొన్ని రాష్ట్రాలలో యువత పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించింది. ఫీజుల పెంపుదలకూ నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడుతున్నారు. ఈ నూతన సంవత్సరంలో మరిన్ని పోరాటాలు,



ప్రతిఘటనా కేంద్రాలు మొదలవుతాయి.

అన్నిటికన్నా ఘోరం

అంతర్జాతీయంగా చూస్తే 2024 అన్నిటినీ మించి ముమ్మందుగా గాజాలో పాలస్తీనియన్లపై ఇజ్రాయిల్ సాగించిన జాతి హత్యాకాండ ముమ్మందుగా గుర్తుండి పోతుంది. 21వ శతాబ్దంలోనే అతి ఘోరమైన జాతి మేధం అది. 2023 అక్టోబరులో మొదలైన ఈ క్రూర దాడి 2024 పొడుగునా కొనసాగింది. నూతన సంవత్సరం మొదలవు తున్నా ఉపశమన సూచనలు లేవు. పౌరులనే లక్ష్యంగా చేసుకుని వైమానిక దాడులు, డ్రోన్లు, మందుగుండు ప్రయోగాలు సాగుతున్నాయి. మరీ ప్రత్యేకించి ఆస్పత్రులను స్కూళ్లను దాడికి లక్ష్యంగా చేసుకుంటున్నారు. గాజాకు ఆహార సరఫరాలను నిలిపేయడంతో ఆకలి మంటలు కూడా జాతి నరమేధానికి ఆయుధంగా మారాయి. ఈ అమెరికా అండతో ఇజ్రాయిల్ సాగిస్తున్న ఈ దురాక్రమణను ఆపేందుకోసం జోక్యం చేసుకోవడంలో వైఫల్యం ప్రపంచమంతటా నిస్పృహ వ్యక్తమవుతున్నది. అదే సమయంలో ఈ మారణహోమాన్ని తట్టుకుని అసాధారణమైన ధైర్యంతో ప్రతిఘటిస్తున్న పాలస్తీనా ప్రజలపై ప్రశంసలతోపాటు సంఘీభావం కూడా వ్యక్తమవుతున్నది.

మితవాదం..వామపక్ష ప్రత్యామ్నాయం..

2024లో యూరప్‌లో పచ్చి మితవాద శక్తులు ముందుకొచ్చాయి. మధ్యేవాద సోషల్ డెమోక్రాట్లు నయా ఉదారవాద విధానాలను ఆలింగనం చేసుకున్న మితవాదం వైపు మొగ్గే పరిణామ క్రమానికి ఇది పరాకాష్ట. నికరమైన వామపక్ష శక్తి లేని ఈ దేశాల్లో ప్రతిపక్ష స్థానాన్ని మితవాదులు ఆక్రమిస్తున్నారు. వామపక్షం ఒక సమర్థమైన ప్రత్యామ్నా యాన్ని ముందుకు తేగలిగిన చోట్ల పచ్చి మితవాద శక్తులకు అది పోటీ ఇవ్వగలుగుతున్నది. ఫ్రాన్స్‌లో వామపక్ష కూటమిగా వున్న పాపులర్ ఫ్రంట్ పార్లమెంటు ఎన్నికల్లో అతి పెద్ద శక్తిగా వచ్చి అభివృద్ధి నిరోధకులను నిలవరించగలిగింది. బెల్జియం వామపక్షం గత ఏడాది యూరోపియన్ పార్లమెంటు ఎన్నికల్లోనూ జాతీయ స్థానిక ఎన్నికల్లోనూ చెప్పుకోదగిన విజయాలు సాధించింది.

స్వతంత్ర శక్తి, సమైక్య పోరాటం

భారత దేశంలో కూడా వామపక్షం శక్తి సామర్థ్యాలు రానున్న రోజుల్లో ఆవిష్కృతం కావాలి. నూతన సంవత్సరంలో సమైక్య వామపక్ష శక్తి సమర్థతతో సకల ప్రజాస్వామిక శక్తులనూ కూడగట్టగలగాలి. హిందూత్వ కార్పొరేట్ పాలక వ్యవస్థను ఓడించేందుకు లౌకిక ప్రజాస్వామిక శక్తులు చేస్తున్న పోరాటాన్నిది బలోపేతం చేస్తుంది.2025 ఏప్రిల్‌లో 24వ జాతీయ మహాసభకు సిపిఐ(ఎం) సమాయత్తమవుతోంది. తన స్వతంత్ర శక్తిని పార్టీ ప్రజా పునాదిని పెంచుకోవడం కోసం అది తన సమర్థతనంతటినీ మలుచుకోవాలి. తద్వారా వామపక్ష ప్రజాస్వామిక ప్రత్యామ్నాయ ప్రయత్నాలు దృఢతరమవుతాయి.

## బీజేపీ సర్కారుపై బీజేడీ ఆగ్రహం

భువనేశ్వర్, ఒడిశా ప్రభుత్వ తీరుపై ప్రతిపక్ష బీజేడీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎన్నికల సందర్భంగా అధికారమే లక్ష్యంగా ప్రజలకు తప్పుడు హామీలు ఇచ్చిన బీజేపీ.. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని మండిపడింది. ద్రవ్యోల్బణం పెరుగుతున్నా ప్రభుత్వానికి పట్టడంలేదని, నిత్యావసర వస్తువుల ధరలకు కళ్లెం వేయడం ప్రభుత్వానికి చేతగావడం లేదని ఆరోపించింది. ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా బీజేడీ పెద్ద ఎత్తున ఆందోళనకు తెరతీసింది. ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో సోమవారం ప్రతిపక్ష బీజేడీ శ్రేణులు భారీగా గుమిగూడాయి. ప్రభుత్వ తీరును ఎండగట్టేందుకు భారీ బహిరంగసభను ఏర్పాటు చేశాయి. ఒడిశాలో బీజేడీ అందోళనకు సంబంధించిన దృశ్యాలను కింది వీడియోలో చూడవచ్చు..

# త్వరలో బుల్లెట్ ట్రైన్ కల సాకారం

హైదరాబాద్, భారత్‌లో త్వరలోనే బుల్లెట్ ట్రైన్ కల సాకారం కానుంది అని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. రైల్వేలో మౌలిక సదుపాయాల కల్పన అత్యాధునికంగా, శరవేగంగా జరుగుతోందని తెలిపారు. ఆధునిక హంగులతో నిర్మితమైన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, సోమన్న, కిషన్ రెడ్డి, బండి సంజయ్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టును రూ. 428 కోట్లతో చేపట్టారు. 19 ట్రాక్‌లు, ఐదు లిఫ్ట్‌లు, ఐదు ఎస్కలేటర్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌తో సౌకర్యవంతమైన ప్రయాణం సాధ్యమవుతుంది. కనెక్టివిటీకి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం. వికసిత్ భారత్ సంకల్పంతో ముందుకు వెళ్తున్నాం. మెట్రో నెట్ వర్క్ 1000 కి.మీ. పైగా పరిధి విస్తరించింది. రైల్వే ఆధునీకరణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. జమ్మూకశ్మీర్, ఒడిశా, తెలంగాణలో కొత్తగా కనెక్టివిటీకి ఏర్పాట్లు జరిగాయి. దేశ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచేలా కృషి చేస్తున్నాం. ఒక్కో అడుగు వేసుకుంటూ దేశంలో కొత్త పుంతలు తొక్కిస్తున్నాం. నాలుగు విభాగాల్లో రైల్వేలను అభివృద్ధి చేస్తున్నాం. మారుమూల ప్రాంతాల అభివృద్ధే మా లక్ష్యం. రైల్వేలో మౌలిక సదుపాయాల కల్పన అత్యాధునికంగా, శరవేగంగా జరుగుతోంది. వందే భారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్లను ప్రవేశపెట్టాం. వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో స్లీపర్ వంటి సౌకర్యాలు కల్పించాం. హైస్పీడ్ రైళ్ల కోసం డిమాండ్ పెరుగుతోంది. త్వరలోనే భారత్‌లో బుల్లెట్ ట్రైన్ కల సాకారం అవుతుంది. కోట్లాది మంది ప్రజలను వందే భారత్ రైళ్లు గమ్య స్థానాలకు చేర్చుతున్నాయి. గడిచిన పదేండ్లలో 30 వేల కిలోమీటర్ల రైల్వే లైన్లను నిర్మించాం. భారత రైల్వేలకు బెంచ్ మార్క్ క్రియేట్ చేస్తున్నాం. దశాబ్ద కాలంలో రైల్వే కొత్తరూపం సంతరించుకుంది. రైల్వే ఆధునికీకరణ దేశం ముఖచిత్రాన్నే మారుస్తోంది అని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు.

## పెరుగుతున్న హెచ్ఎంపీవీ కేసులు

న్యూఢిల్లీ, భారత్‌లో హ్యూమన్ మెటాప్న్యూమోవైరస్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. ఇప్పటికే కర్ణాటక రాజధాని బెంగళూరులో ఇద్దరు చిన్నారులకు వైరస్ పాజిటివ్‌గా తేలిన విషయం తెలిసిందే. తాజాగా గుజరాత్ రాష్ట్రంలో మరో కేసు బయటపడింది. రెండు నెలల చిన్నారికి వైరస్ పాజిటివ్‌గా తేలింది. ప్రస్తుతం ఆ శిశువు అహ్మదాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిసింది. శిశువు ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం స్థిరంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. బాధిత కుటుంబానికి రాజస్థాన్‌లోని దుంగార్‌పూర్‌గా తెలిసింది. తాజా కేసుతో భారత్‌లో మొత్తం హెచ్ఎమ్‌పీవీ కేసుల సంఖ్య మూడుకు చేరింది. అంతకుముందు బెంగళూరులోని బాప్టిస్ట్ ఆసుపత్రిలో 3, 8 నెలల చిన్నారులకు వైరస్ సోకినట్లు తేలిన విషయం తెలిసిందే. మూడు కేసుల్లో వైరస్ సోకిన పిల్లల కుటుంబ సభ్యులకు అంతర్జాతీయ ప్రయాణాలు చేసిన హిస్టరీ లేదు. అయినప్పటికీ వైరస్ బారినపడటం ఆందోళన కలిగిస్తోంది.

# 26 నుంచి సరికొత్త పాలన !

హైదరాబాద్,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనలో మరింత దూకుడు పెంచేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో ఈనెల 26వ తేదీ నుంచి సరికొత్త పాలనకు శ్రీకారం చుట్టబోతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయింది. ఈ ఏడాది కాలంలో తాను అనుకున్న విధంగా రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు ఒక్కో అడుగు ముందుకు వేస్తూ వచ్చిన రేవంత్ అదే సమయంలో ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలపై ఎదురు దాడినీ కొనసాగించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేస్తూ సాగుతున్నారు. అయితే ఈ ఏడాది కాలంలో రేవంత్ సర్కార్ పాలనకు అత్తెసరు మార్కులే వచ్చాయి. హామీలను అమలు చేయడంలో రేవంత్ సర్కార్ కొంత మేర విఫలమైందన్న వాదన తెలంగాణ సమాజంలో బలంగా వ్యక్తమవుతోంది. ముఖ్యంగా రైతులకు మేలుచేసే విషయంలో ఏడాది కాలంలో ప్రభుత్వం ఆశించిన స్థాయిలో విజయవంతం కాలేదన్న అభిప్రాయం ఉంది. రెండు లక్షల బ్యాంకు రుణాలను మాఫీ చేసినప్పటి.. రైతులందరికీ రుణమాఫీ అందలేదు. దీంతో రుణమాఫీ కాని రైతులు రేవంత్ సర్కార్ పై గుర్రుగా ఉన్నారు. ప్రభుత్వం మాత్రం అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ రుణమాఫీ చేస్తున్నామని చెబుతోంది. అయితే, ఏడాది కాలంలో వైఫల్యాలను సరిదిద్దుకుంటూ సరికొత్త పాలనకు శ్రీకారం చుట్టాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. ఇందుకోసం జనవరి 26వ తేదీని ముహూర్తంగా నిర్ణయించుకున్నారు. జనవరి 26వ తేదీ నుంచి సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. గడిచిన ఏడాదిలో పాలనాపరంగా, రాజకీయంగా జరిగిన లోటుపాట్లను గ్రహించి వాటిపై పట్టు సాధించేందుకు రేవంత్ ఫోకస్ పెట్టారు. అందు కోసం నేరుగా జిల్లాల్లోని ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి సిద్ధమవుతున్నారు. ఈనెల 14వ తేదీ నుంచి 24 వరకు రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలకు వెళ్లనున్నారు. హైదరాబాద్ తిరిగి వచ్చిన తరువాత 26వ తేదీన రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొని.. అదే రోజు జిల్లాల పర్యటనకు రేవంత్ శ్రీకారం చుట్టనున్నట్లు సమాచారం. శనివారం జరిగిన తెలంగాణ కేబినెట్ సమావేశంలో రేవంత్ రెడ్డి రైతు భరోసా పథకంపై కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆ పథకంతో పాటు మరికొన్ని పథకాలకు జనవరి 26వ తేదీ నుంచే రేవంత్ సర్కార్ శ్రీకారం చుట్టనుంది. అంతకు ముందు 16వ తేదీ నుంచే మంత్రులు నియోజకవర్గాల వారిగా పర్యటనలు చేయనున్నారు. జనవరి 26 నుంచి రేవంత్ సర్కార్ ప్రారంభించబోయే పథకాలపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించనున్నారు. కేబినెట్ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. జనవరి 26 నుంచి రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలుకు నిర్ణయించారు. కేబినెట్లో తీసుకున్న నిర్ణయాలపై స్వయంగా రేవంత్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. గత ప్రభుత్వంలో రైతు బంధు పథకం కింద రెండు దఫాలుగా ఎకరానికి రూ.10వేలు అందించింది. అయితే, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీ ఎకరాకు రెండు దఫాలుగా రూ.12వేలు ఇచ్చేందుకు నిర్ణయించింది. ఈ పథకానికి రైతు భరోసాగా నామకరం చేసిన విషయం తెలిసిందే. గత బీఆర్ఎస్ హయాంలో రైతులకు ఎన్ని ఎకరాలు ఉన్నా పరిమితి లేకుండా రైతు బంధు పథకం అమలైంది. ఆ క్రమంలో వ్యవసాయం యోగ్యం కాని భూములు, రాళ్లురప్పలు, మైనింగ్ కోసం కేటాయించిన భూములు, రియల్ ఎస్టేట్ వెంచర్ వేసిన భూములకు, పరిశ్రమలకు కేటాయించిన భూములకు సైతం రైతు బంధు నిధులు పడ్డాయి. దీంతో ప్రజాధనం భారీగా వృథా అయ్యిందని గతంలో కేసీఆర్ ప్రభుత్వంపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. ప్రస్తుతం రేవంత్ సర్కార్ రైతు భరోసా పథకం అమలు విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంది. కేవలం వ్యవసాయ యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా సాయం అందిస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. అదే సమయంలో పల్లెల్లో ఉంటూ భూమి లేని వ్యవసాయ రైతు కుటుంబాలకు కూడా ఏడాదికి రూ.12వేలు ఇవ్వాలని ప్రభుత్వం

# మోహన్‌బాబు ముందస్తు బెయిల్ కేసు

న్యూఢిల్లీ, జర్నలిస్టుపై దాడి కేసులో సినీ నటుడు మోహన్ బాబు ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణను అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు వాయిదా వేసింది. సోమవారం మోహన్ బాబు బెయిల్ పిటిషన్‌పై జస్టిస్ సుధాంశు దులియా, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా ధర్మాసనం విచారణ చేపట్టింది. అయితే సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ అందుబాటులో లేకపోవడంతో మోహన్ బాబు తరఫు న్యాయవాది ధర్మాసనాన్ని పాస్ ఓవర్ కోరారు. అయితే ఇందుకు న్యాయమూర్తులు అంగీకరించ లేదు. దీంతో కేసు విచారణను గురువారానికి వాయిదా వేశారు. కొద్దిసేపటి తర్వాత సుప్రీంకోర్టు వద్దకు ముకుల్ రోహత్గీ చేరుకున్నారు. బెయిల్ పిటిషన్‌పై విచారణ చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనికి ససేమిరా అన్న ధర్మాసనం.. గురువారానికి కేసు విచారణను వాయిదా వేసినట్లు తెలిపింది. గత సంవత్సరాంతంలో మంచు మోహన్ బాబు ఫ్యామిలీలో వివాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటన రెండు తెలుగు రాష్ట్రాల్లో పెను సంచలనం సృష్టించింది. ఆస్తి పంపకాల్లో తేడాలు రావడంతో మంచు మనోజ్, మోహన్ బాబు మధ్య వివాదం చెలరేగింది. ఈ వివాదంలో మోహన్ బాబు, విష్ణు ఒక సైడ్ ఉండగా.. మనోజ్ మాత్రం మరో సైడ్ అయిపోయారు. ఈ నేపథ్యంలో విష్ణు, మనోజ్ మధ్య తీవ్ర గొడవలు చోటు చేసుకున్నాయి. ఇద్దరూ పెద్దఎత్తున బౌన్సర్ల పెట్టి మరీ ఘర్షణకు దిగారు. అయితే డిసెంబర్ 10వ తేదీన హైదరాబాద్ జల్‌పల్లిలోని తన నివాసంలోకి మనోజ్‌ను రానీయకుండా మోహన్ బాబు ఆపేశారు. అదే ఇంట్లో తన కుమార్తె ఉండడంతో మనోజ్ పెద్దఎత్తున తన అనుచరులు, జర్నలిస్టులతో ఇంట్లోకి ప్రవేశించేందుకు యత్నించారు. గేట్లు బద్దలు కొట్టి మరీ లోపలికి వెళ్లారు. గేట్లు బద్దలు కొట్టుకుని మనోజ్ ప్రవేశించడంతో మోహన్ బాబు ఇంటి నుంచి బయటకు వచ్చారు. ఇదే సమయంలో ఓ టీవీ ఛానల్‌కు చెందిన జర్నలిస్టు ఆయన్ను ప్రశ్నించేందుకు ప్రయత్నించారు. దీంతో ఆగ్రహించిన మోహన్ బాబు.. రిపోర్టర్ వద్ద ఉన్న మైక్ లాక్కొని అతడిపైనే దాడి చేశారు. దీంతో జర్నలిస్టు తలకు తీవ్రగాయాలు అయ్యాయి. ఘటనపై బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. అయితే పోలీసులు తనను అరెస్టు చేయకుండా ఆదే చాలంటూ తెలంగాణ హైకోర్టును మోహన్ బాబు ఆశ్రయించారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం అతని పిటిషన్‌ను కొట్టివేసింది. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును మోహన్ బాబు ఆశ్రయించారు. కాగా, ఇవాళ జరగాల్సిన విచారణను అత్యున్నత న్యాయస్థానం గురువారానికి వాయిదా వేసింది.

# బీజేపీలో బండి వర్సెస్ ఈటల..

హైదరాబాద్,తెలంగాణలో బీజేపీ పయనం బావిలో కప్ప మాదిరిగా తయారైంది. రాష్ట్రంలో ఆ పార్టీ ప్రస్థానం ఒక అడుగు ముందుకు రెండడుగులు వెనక్కు అన్నచందంగా సాగుతోంది. అధికారమే తరువాయి అన్నట్లుగా ఒక సమయంలో బలంగా కనిపించిన ఆ పార్టీ ఆ తరువాత బలహీనపడింది. దక్షిణాదిన బలోపేతం కావడానికి ఆశాదీపంగా తెలంగాణ రాష్ట్రాన్ని బీజేపీ భావిస్తోంది. అందుకే ఏ మాత్రం అవకాశం ఉన్నా.. రాష్ట్రానికి ఆ పార్టీ అగ్రనాయకత్వం క్యూ కట్టి మరీ రాష్ట్రానికి వచ్చేస్తున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ, ఆ తరువాత సార్వత్రిక ఎన్నికల సమయంలోనూ కూడా ప్రధాని మోడీ సహా బీజేపీ అగ్రనాయకత్వం అంతా తెలంగాణలో పార్టీ కోసం గట్టిగా ప్రచారం చేశారు. అయితే ఆ పార్టీ ఆ రెండు ఎన్నికలలోనూ చెప్పుకోదగ్గ స్థానాలలో విజయం సాధించినా, రాష్ట్రంలో అధికారం అన్న కల మాత్రం నెరవేరలేదు. ఇప్పుడు బీజేపీ అగ్రనాయకత్వం వచ్చే అసెంబ్లీ ఎన్నికలలోనైనా అత్యధిక స్థానాలలో విజయం సాధించి రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టాలన్న వ్యూహంతో అడుగులు వేస్తున్నది. అయితే ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వంలో పెచ్చరిల్లిన విభేదాల కారణంగా ఆ ఆశ నిరాశ కాకతప్పదని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. పార్టీలో అంతర్గత విబేధాలకు ప్రధాన కారణం.. అగ్రనాయకత్వం ముందు వెనుకలు ఆలోచించకుండా.. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారిని వచ్చినట్లుగా చేర్చుకుని కీలక పదవులు అప్పగించడమే కారణమని అంటున్నారు. ఆ కారణంగానే పార్టీలో కొత్త, పాత నేతల మధ్య పూడ్చలేనంతగా అగాధం ఏర్పడింది. దీంతో కింకర్తవ్యం అని పార్టీ అధిష్ఠానం తలలు పట్టుకోవలసిన పరిస్థితి ఉంది. పార్టీ రాష్ట్ర శాఖకు కొత్త అధ్యక్షుడిని నియమించేందుకు కూడా ముందువెనుకలాడాల్సిన పరిస్థితి నెలకొంది. పాతవారిని సముదాయించలేక, కొత్త వారిని నియంత్రించలేక నానా ఇబ్బందులూ పడుతోంది. కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా బిజీగా ఉంటూ, రాష్ట్ర వ్యవహారాలను మేనేజ్ చేయడం కష్టం అనీ, రాష్ట్ర పార్టీకి కొత్త అధ్యక్షుడిని నియమిస్తామనీ బీజేపీ హైకమాండ్ ఎప్పుడో అంటే సార్వత్రిక ఎన్నికల ఫలితాల వెంటనే ప్రకటించింది. అయినా ఆ దిశగా ఒక్కటంటే ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేకపోయింది. అందుకు కారణంగా పార్టీలోని అంతర్గత విభేదాలే అనడానికి ఇసుమంతైనా సంకోచించాల్సిన అవసరం లేదు. గత రెండు నెలల కిందటి వరకూ పార్టీ రాష్ట్ర అధ్యక్షపదవి రేసులో ముగ్గురు నుంచి నలుగురు ఉన్నప్పటికీ అనేక వడపోతల తరువాత రేసులో ప్రధానంగా ఈటల రాజేందర్ నిలిచారు. అయితే పార్టీలోనూ, పార్టీ క్యాడర్ లోనూ మంచి పట్టు ఉన్న కేంద్ర మంత్రి, పార్టీ రాష్ట్ర శాఖ మాజీ అధ్యక్షుడూ బండి సంజయ్ అడ్డుగా నిలుస్తున్నారు. పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడిగా ఈటల తప్ప మరెవరైనా అభ్యంతరం లేదని ఆయన పార్టీ హైకమాండ్ వద్ద గట్టిగా పట్టుబడుతున్నారు. పార్టీ రాష్ట్ర శాఖ పగ్గాలు ఎట్టి పరిస్థితుల్లోనూ బయటనుంచి వచ్చి చేరిన వారికి అప్పగించడానికి తాము అంగీకరించబోమని పార్టీలోనిహిందూ హిందుత్వ వాదులతో పాటు ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్, వీహెచ్ పీ వంటి సంస్థలూ పట్టుబడుతున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు అప్పటి వరకూ పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడిగా ఉన్న బండి సంజయ్ ను అనూహ్యంగా బీజేపీ హైకమాండ్ మార్చేసింది. ఆయన స్థానంలో కిషన్ రెడ్డిని నియమించింది. ఆ మార్పు వెనుక ఉన్నది ఈటల రాజేందర్ అని అప్పట్లో పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. అప్పట్లో పార్టీ చేరికల కమిటీకి నేతృత్వం వహిస్తున్న ఈటల రాజేందర్ కు పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడిగా బండి సంజయ్ అడుగడుగునా అడ్డు పడ్డారనీ, ఆ కారణంగానే ఈటల పార్టీలోకి పెద్ద ఎత్తున చేరికలకు చేసిన ప్రయత్నాలు ముందుకు సాగలేదనీ ఈటల వర్గీయులు అప్పట్లో ఆరోపణలు గుప్పించారు. అప్పటి నుంచీ ఇరువురి మధ్యా ఉప్పూ నిప్పు అన్న చందంగానే సంబంధాలు ఉన్నాయి. ఆ కారణంగానే ఈటలకు పార్టీ అధ్యక్ష పగ్గాలు అప్పగించేందుకు బీజేపీ హైకమాండ్ ఇప్పుడు ముందువెనుకలాడుతోందని పార్టీ వర్గాలే అంటున్నాయి. అయితే రాష్ట్రంలో పార్టీ బలోపేతం కావాలంటే తెలంగాణ సమాజంలో గుడ్ విల్ ఉండటం, బీసీ నేత కావడంతో ఈటలకు పగ్గాలు అప్పగించడమే మేలని హైకమాండ్ భావిస్తోందనీ, అదే సమయంలో తొలి నుంచీ బీజేపీలో ఉన్న బండి సంజయ్ మాటను తోసి రాజనే ధైర్యం కూడా బీజేపీ హైకమాండ్ చేయడం లేదని అంటున్నారు. బండి సంజయ్, ఈటల మధ్య సయోధ్య కోసం పార్టీ పెద్ద తలకాయలు చేస్తున్న ప్రయత్నాలు ఓ కొలిక్కిరావడం లేదనీ, అందుకే తెలంగాణ రాష్ట్ర పార్టీ అధ్యక్ష పదవి నియామకం విషయంలో నెలల తరబడి జాప్యం జరుగుతోందనీ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఈటలకు పదవి ఇస్తే బండి ఇన్ యాక్టివ్ అవుతారు.

# ఐదు దశాబ్దాల యుటిఎఫ్ మహా ప్రస్థానం

అమరావతి,ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) 17వ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలు జనవరి 5వ తేది నుండి 8వ తేది వరకు నాలుగు రోజులపాటు కాకినాడలో జరగనున్నాయి. ఎ.పి యు.టి.ఎఫ్ స్థాపించి 50 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో ఈ విద్యా వైజ్ఞానిక మహాసభలు స్వర్ణోత్సవ మహాసభలుగా ప్రాధాన్యత సంతరించుకోనున్నాయి. ఈ సందర్భంగా ఐదు దశాబ్దాల ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మహాప్రస్థానం గురించి క్లుప్తంగా మననం చేసుకుందాం. 1974 ఆగష్టు 10న ఆవిర్భవించిన ఎ.పి యు.టి.ఎఫ్ తెలుగు నాట ఉపాధ్యాయ ఉద్యమంలో నూతన మార్గదర్శనం చేసింది. అప్పటి వరకు ప్రాంతాల వారీగా, మేనేజ్‌మెంట్ల వారీగా, కేడర్ల వారీగా ఉన్న ఉపాధ్యాయ ఉద్యమాన్ని సంఘటితం చేస్తూ అన్ని మేనేజ్‌మెంట్లు, క్యాడరు ఉపాధ్యాయులను సంఘటిత పరచి రాష్ట్ర వ్యాప్త ఉపాధ్యాయ ఉద్యమ సంఘంగా యుటియఫ్ ఏర్పడింది. అధ్యయనం-అధ్యాపనం-సామాజిక స్పృహ కర్తవ్యాలుగా హక్కులు, బాధ్యతలు రెండు నేత్రాలుగా పని చేయాలన్నది యుటియఫ్ ఆశయం. ఈ ఆశయాలు, లక్ష్యాలు రాష్ట్రంలో ఉపాధ్యాయులందరికీ ఆదర్శమయ్యాయి. మార్గనిర్దేశం చేశాయి. తొలి తరం నాయకత్వం త్యాగాలు, క్రమశిక్షణ, పోరాటాలు, నిర్మాణ పద్ధతులు, మహాసభలు సాధించిన ఘన విజయాలు యువ కార్యకర్తలను, ఉపాధ్యాయులను ఉద్యమంలోకి ఆకర్షించాయి. ఏ ఏటికాయేడు సంఘ సభ్యత్వం గణనీయంగా పెరిగి పాతికేళ్ళ నాటికే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో లక్ష ఇరవై వేల సభ్యత్వాన్నికి చేరుకొని 23 జిల్లాల్లో విస్తరించింది. ఈ 5 దశాబ్దాల నాటికి తెలంగాణ రాష్ట్రంలోని ముప్పై వేలకు పైగా సభ్యత్వంతో కలుపుకొని ఉభయ తెలుగు రాష్ట్రాల్లో లక్షా యాభై వేలు పైగా సభ్యత్వం దాటింది. 2014 తర్వాత ఏర్పడిన ప్రస్తుత నవ్యాంధ్రప్రదేశ్ లోని 26 జిల్లాలోనూ శాఖలు, లక్షకు పైగా సభ్యత్వంతో రాష్ట్రంలోనే అగ్రగామి ఉపాధ్యాయ సంఘంగా నిలిచింది. ఉపాధ్యాయ ఉద్యమంలో అతి పెద్ద ఉపాధ్యాయ సంఘంగా ఉపాధ్యాయ ఉద్యమానికే మార్గదర్శకంగా నిలిచింది.రాష్ట్రంలో నేడు ఉపాధ్యాయులకు ఉన్న అనేక సౌకర్యాలు ఉపాధ్యాయ ఉద్యమం పోరాడి సాధించుకున్నవే. ఈ పోరాటాలను ఎ.పి యుటియఫ్ స్వతంత్రంగాను, ఇతర సంఘాల తోను కలిసి నిర్వహించింది. అనేక ఉమ్మడి పోరాటాలను ముందుండి నడిపించింది. ఉపాధ్యాయులకు రీగ్రూపింగ్ స్కేళ్ళ సాధన, ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కేళ్లు, ఎయిడెడ్ టీచర్లకు డైరెక్ట్ పేమెంట్, భాషా పండితులకు గ్రేడ్-1 స్కేలు, మున్సిపల్ టీచర్ల జీతాలు 010 పద్దుతో చెల్లింపు, ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్ల సాధన, అప్రెంటీస్ విధానం రద్దు, బదిలీల కౌన్సిలింగ్ విధానం, ఉమ్మడి సర్వీసు రూల్సు సాధన కోసం యుటియఫ్ స్వతంత్రంగాను, సమైక్యంగాను ఉపాధ్యాయ ఉద్యమాలలో అగ్ర భాగాన నిలిచి పోరాడింది. రాష్ట్రంలో కంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీం (సిపిఎస్) రద్దు కోరుతూ యుటియఫ్ విభిన్న పద్ధతుల్లో ఉద్యమాలు నేటికి కొనసాగిస్తూనే ఉన్నది.యుటియఫ్ ఆవిర్భావం నుండి నేటి వరకు ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించిన పదహారు విద్యా వైజ్ఞానిక మహాసభలు సంఘ విస్తరణకు తోడ్పడ్డాయి. ఈ మహాసభల్లో పాలక, ప్రతిపక్ష నేతల ప్రసంగాలు, ప్రముఖ వక్తలు, సంఘ నాయకత్వం స్ఫూర్తిదాయక ప్రసంగాలు ఆహుతులైన యువ ఉపాధ్యాయులను ఆకర్షించి, అనేక ప్రాంతాల్లో ఉద్యమం విస్తరించడానికి దోహదపడింది. ఆశయ నిబద్ధత కలిగిన కార్యకర్తలు అధికంగా ఉన్నందున యుటియఫ్ దిన దిన ప్రవర్ధమానమైంది. యుటియఫ్ పుట్టుకకు, పెరుగుదలకు సుస్థిరతకు అవిశ్రాంత కృషి చేసిన, చేస్తున్న నాయకత్వం రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిల్లో ఉంది. సంఘ అభివృద్ధి, ఉపాధ్యాయ ఉద్యమ విస్తరణ లక్ష్యంగా స్వచ్ఛందంగా ఉపాధ్యాయ ఉద్యోగ విరమణ చేసి సంఘంలో హోల్‌టైమర్లుగా పనిచేస్తున్న నాయకత్వం వుంది. ఉపాధ్యాయులతో నిత్య సంబంధాలు కలిగి, నాయకత్వం కింద సుశిక్షుతులైన సైనికుల వలె పని చేస్తున్న జిల్లా, మండల, పట్టణ శాఖలు కార్యకర్తలే యుటియఫ్ అభివృద్ధికి ప్రధాన మూలం. సంఘ అధికార పత్రికగా 'ఐక్య ఉపాధ్యాయ' 1975లో ప్రారంభించబడింది. ఇందులో ఉపాధ్యాయ విద్యా రంగ సమస్యలతో పాటుగా రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాల ద్వారా ఉపాధ్యాయులు చైతన్య వంతులయ్యారు. పత్రిక ద్వారా యుటియఫ్ చేసిన ఉద్యమాలు, పోరాటాలు, ప్రాతినిధ్యాలు సామాన్య ఉపాధ్యాయునికి సైతం చేరువయ్యాయి. సంఘ డైరీ తొలుత 1980లో ప్రారంభించబడింది. రాష్ట్రంలో వ్యాయామ ఉపాధ్యాయులకు వ్యాయామ అధ్యాపక దర్శిని ముద్రించబడింది. ఐక్య ఉపాధ్యాయ ప్రచురణల పేరుతో ప్రతి సంవత్సరం పదవ తరగతి విద్యార్థుల కోసం మోడల్ ప్రశ్నాపత్రాల పుస్తకాలు అందించబడుతున్నవి. అవి ఉపాధ్యాయుల, విద్యార్థుల అభిమానాన్ని చూరగొంటున్నాయి. యుటియఫ్ ఆధ్వర్యంలో 'అకడమిక్ సెల్' స్థాపించి విద్యా రంగంలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు ఉపాధ్యాయుల దృష్టికి తేవడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వానికి తగు సూచనలు చేస్తున్నది. ఉపాధ్యాయ సంక్షేమ పథకాన్ని ప్రకాశం, తూర్పుగోదావరి, నెల్లూరు తిరుపతి జిల్లాలలో ప్రారంభించి చనిపోయిన ఉపాధ్యాయ కుటుంబాలకు ఆసరాగా నిలబడుతున్నది.యుటియఫ్ స్థాపించిన నాటి నుండి విద్యా రంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమిస్తునే ఉన్నది. సంఘ స్థాపన రోజుల్లో ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా అనేక రూపాలలో యుటియఫ్ నిరసన తెలిపింది. నిర్బంధ డిపాజిట్, నిర్బంధ రిటైర్మెంట్‌కు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించింది. ఈ పోరాటాల్లో సంఘ కార్యకర్తలు అనేక నిర్బంధాలకు గురయ్యారు. ఇటీవల వరకు జరిగిన సిపిఎస్ రద్దు పోరాటాల్లో సైతం యుటియఫ్ నాయకత్వం, కార్యకర్తలు అనేకమార్లు అరెస్టయ్యారు. 1976 నుండి శాసనమండలిలో యుటియఫ్ బలపరచిన పలువురు ఉపాధ్యాయ అభ్యర్థులు శాసనమండలి సభ్యులుగా ఎన్నియ్యారు. ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్)గా శాసనమండలిలో విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలను ప్రస్తావిస్తూ యుటియఫ్ ఉద్యమానికి అండగా ఉన్నారు. ఒక్క రూపాయి ఖర్చు పెట్టకుండా, ఉపాధ్యాయుల విరాళాలతో శాసన మండలికి ఎన్నికై అందరికి ఆదర్శంగా నిలిచారు. యుటియఫ్ కృషి ఫలితంగా 2000 సంవత్సరంలో జాతీయ స్థాయిలో ఆల్ ఇండియా స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ (ఎస్‌టిఎఫ్ఐ) ఏర్పాటైంది. వివిధ రాష్ట్రాల ఉపాధ్యాయ సంఘాలతో జాతీయ స్థాయి ఉద్యమాల్లో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అగ్ర భాగాన నిలిచింది. నాటి నుండి యుటియఫ్ రాష్ట్ర నాయకత్వం ఎస్‌టిఎఫ్ఐ కీలక బాధ్యతలు నిర్వహిస్తూ జాతీయ స్థాయి విద్యారంగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్నది. ఇలా యుటియఫ్ ప్రస్థానంలో ఎన్నో మైలురాళ్ళు. ఇంతటి మహోన్నత ఉద్యమ చరిత్ర కలిగిన సంఘం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ ఫెడరేషన్. ఈ స్వర్ణోత్సవ విద్యా వైజ్ఞానిక మహాసభల స్ఫూర్తితో%ొ%రాష్ట్రంలో భవిష్యత్ ఉపాధ్యాయ ఉద్యమ దిశా నిర్దేశం చేస్తూ మరింత చైతన్యంతో ముందుకు సాగనున్నది.

# పక్షుల రక్షణతో ప్రకృతి సంరక్షణ

హైదరాబాద్,పక్షులు మానవునికి జీవన గమనం నేర్పుతాయి. వాటిని కాపాడటం మన కర్తవ్యం' అని భారత దేశ పక్షి శాస్త్ర పితామహుడు సలీం అలీ అన్నమాటలు జనవరి 5, జాతీయ పక్షుల దినోత్సవం సందర్భంగా నెమరు వేసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది. పక్షులు ప్రకృతికి అందాన్ని, పక్షుల గానం మనస్సుకు ఆహ్లాదాన్ని ఇస్తాయి. పక్షుల జీవన విధానం మానవునికి సహనాన్ని, శ్రమను, స్వేచ్ఛను నేర్పుతాయి. వీటి కదలికలు, జీవన శైలులు పర్యావరణ పరిస్థితులపై మానవునికి స్పష్టమైన సంకేతాలను ఇస్తాయి. పక్షులు వ్యవసాయంలో ముఖ్యమైన పాత్ర వహిస్తాయి. పంటలకు హానిచేసే పురుగులను తిని పంటలను రక్షిస్తాయి. పక్షులు పుష్పించే పూలనుండి మకరందాన్ని పీల్చేక్రమంలో పరాగసంపర్కానికి సహకరిస్తాయి. ఈ ప్రక్రియ పంటల ఉత్పాదకతను పెంచుతుంది. అందుకని పక్షులను వ్యవసాయానికి సహజ మిత్రులు అని అంటాము. చనిపోయిన చిన్న జీవుల అవశేషాలను తినడం ద్వారా పక్షులు (గద్దలు, రాబందులు) వ్యాపించే రోగాలను తగ్గిస్తాయి. ఇవి పర్యావరణానికి అందాన్ని జోడించి పర్యాటకులను ఆకర్షించి ఆర్థికాభివృద్ధికి దోహదపడుతాయి. ఇంతగా మనిషికి, ప్రకృతి, వ్యవసాయానికి విడదీయరాని అనుబంధం ఉన్న పక్షులు నేడు అడవులు అంతరించిపోవుట వలన, కమ్యూనికేషన్ రంగాలలో సాంకేతికత విప్లవాత్మకంగా అభివృద్ధి చెందడం వలన అంతరించిపోవుటకు సమీప దూరంలోఉన్నాయి. నేడు ప్రపంచ వ్యాప్తంగా అడవుల విస్తీర్ణం ఊహకు కూడా అందని వేగంతో రోజురోజుకి తగ్గిపోతుంది. దీనికి గల ప్రధాన కారణం జనాభా విస్ఫోటనం, గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరాస్యత. వీటి కారణంగా అడవులను నరికి నివాస స్థలాలను ఏర్పరుచుకుంటున్నారు. ఆహార కొరతను అధిగమించుటకు అడవులను నరికి సాగుభూమిని వృద్ధి చేసుకుంటున్నారు. నిరక్షరాస్యత కారణంగా దీని ఫలితాలను అంచనా వేయలేకపోతున్నారు. పక్షులు వాటి నివాస స్థలాలైన వృక్షాలపై అవాసాలను కోల్పోయి అంతరించిపోవుటకు దగ్గర వుతున్నాయి. ఉదాహరణకు బట్టమేక పక్షి, మన జాతీయ పక్షి నెమలి.కమ్యూనికేషన్ రంగాలలో సాంకేతిక విప్లవం ఎంతో సంతోషకరమైన విషయం అయినప్పటికీ పక్షుల మనుగడకు నష్టం వాటిల్లుతుందనే సమాచార వ్యాప్తి పక్షి, ప్రకృతి ప్రేమికులను కలవరపెడుతోంది. చరవాణి(మొబైల్)ల సమాచార ప్రసారం కోసం రేడియోత రంగాలను విడుదల చేస్తాయి. ఈ రేడియో తరంగాలు చరవాణి (మొబైల్) ప్రసార స్తంభాల (సెల్టవర్స్) ద్వారా వ్యాప్తి చెందుతాయి. ఈ రేడియో తరంగాలు చిన్నజీవులైన పక్షులపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతాయి. చారవాణి ప్రసార స్థంభాల ద్వారా వ్యాప్తి చెందే వికిరణాల కారణంగా పక్షులు వాటి దారులను గుర్తించడంలో సమస్యలను ఎదుర్కొంటున్నాయి. వీటి కారణంగా పక్షులు ఆవాస స్థలాలు మారిపోతున్నాయి. పెరిగిన ఉష్ణోగ్రతలు, ఆహార లభ్యతలో తగ్గుదల వలన పక్షులు తమ సంతతిని పెంచటంలో ఇబ్బందులు పడుతున్నాయి. చరవాణి స్థంభాలు విడుదల చేసే రేడియా తరంగాల ప్రభావం వలన పక్షుల జ్ఞానేంద్రియాలు (సెన్స్‌ఆర్గాన్స్) దెబ్బతిని ఆహారాన్ని గుర్తించడంలో సమస్యలను ఎదుర్కొంటున్నాయి. ఈ మధ్యకాలంలో జరిగిన అన్ని శాస్త్రీయ పరిశోధనలు చరవాణి ప్రసార స్థంభాల చుట్టూప్రక్కల ఉన్న పక్షుల జనాభా తగ్గుముఖం



పట్టిందని ఉద్ఘాటిస్తున్నాయి.

పక్షుల రక్షణ కోసం చట్టాలు

భారత దేశంలో పక్షులను రక్షించడానికి, వాటి నివాస స్థలాలను కాపాడటానికి వివిధ చట్టాలు అమలులో ఉన్నాయి.

1. వన్యప్రాణి పరిరక్షణ చట్టం -1972 ప్రకారం ఏ వ్యక్తి అయినా పక్షులను హరించడం, గూడులను ధ్వంసం చేయడం, పక్షులు పెట్టిన గుడ్లను తీయడం నేరంగా పరిగణించబడుతుంది.
2. పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం పక్షులను ఆహారం, నివాసం అందించే చెట్లను నరకడం లేదా వాటి నివాస స్థలాలను ధ్వంసం చేయడం నేరంగా భావించబడుతుంది.

అంతర్జాతీయ చట్టాలు, ఒప్పందాలు

1. ఒప్పందం, అరుదైన పక్షుల అక్రమ వాణిజ్యాన్ని నియంత్రిస్తుంది.
2. తేమభూములను కాపాడటం ద్వారా వలస పక్షుల అవాసాన్నికల్పిస్తుంది.

పక్షుల సంరక్షణ మార్గాలు

పక్షుల సంరక్షణ అనేది పర్యావరణ సంరక్షణకు కీలకం. పక్షులను రక్షించడం ప్రతి మనిషి బాధ్యత. పక్షులు కనుమరుగు అవుతున్న పరిస్థితులలో వాటి జీవన ప్రదేశాలను కాపాడటం, ఆహార భద్రత కల్పించడం, పచ్చదనం పెంచడం, కృత్రిమ రసాయనాల వాడకాన్ని తగ్గించడం, పక్షుల సంరక్షణ గురించి ప్రజలలో అవగాహన పెంచడం, విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, పక్షుల రక్షణ చట్టాలను గౌరవించడం, పర్యవేక్షించడం, చరవాణి ప్రసార స్తంభాల స్థానం, రేడియో తరంగాల పరిమితిని నియంత్రించడం ద్వారా పక్షుల జనాభా సంఖ్యను వృద్ధి చేయవచ్చు. జాతీయపక్షులదినోత్సవం, పక్షుల ప్రాముఖ్యతను గుర్తుచేసుకునే ఒక మంచి సందర్భం. పక్షులను రక్షించడం కేవలం ప్రకృతికి మేలు చేయడం మాత్రమే కాదు, మన భవిష్యత్తుతరాలకు ప్రకృతి సంపదను అందించడం. ప్రతి వ్యక్తి పక్షుల రక్షణలో తమ పాత్ర గుర్తించి, వాటి జీవనాన్ని కాపాడే చర్యలు తీసుకోవాలి. పక్షుల సంరక్షణయే భవిష్యత్తుకు భరోసా.' పక్షులను కాపాడటం అంటే ప్రకృతిని కాపాడటం. ప్రకృతి లేని జీవితం అసంభవం' అని ఎల్డోలియో ఫోల్డ్ అన్న మాటలు మనం ఎప్పుడూ గమనంలో ఉంచుకుని పక్షుల సంరక్షణకు పాటు పడాలి.

# రెరా వ్యవహారాలన్నీ ఇక ఆన్‌లైన్‌లోనే

విజయవాడ, ఆఫ్‌లైన్ కాకుండా ఇక ఆన్‌లైన్‌లోనే రెరా కార్యకలాపాలు వచ్చే నెల నుంచి అమలు చేసేలా చూస్తామని పురపాలకశాఖ మంత్రి నారాయణ ప్రకటించారు. రెరాలో ఆలస్యాలపై వచ్చిన ఫిర్యాదులపై స్పందిస్తూ..రెరా అధికారుల తీరుపై మంత్రి నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. దరఖాస్తులు పెండింగ్‌లో పెట్టడంపై మంత్రి ఫైర్ అయ్యారు. ఏపీ రెరాలో పెండింగ్ దరఖాస్తులపై మంత్రి ఈరోజు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. రేరా అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రెరాలో అనుమతుల కోసం నెలల తరబడి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ విషయాన్ని మంత్రి దృష్టికి పలువురు బిల్డర్లు, డెవలపర్లు తీసుకొచ్చారు. ఎనిమిది నెలలుగా ఎందుకు దరఖాస్తులు పెండింగ్‌లో పెట్టారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాలనే దరఖాస్తుదారులను వేధింపులకు గురి చేస్తునట్లు మంత్రికి ఫిర్యాదు చేశారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా వ్యవహరిస్తున్నారని కొంతమంది అధికారుల తీరుపై మండిపడ్డారు. అంశాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై మంత్రి నారాయణ ఆరా తీశారు. రెరా అధికారులతో నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి ఏపీ రెరాకు సంబంధించి అనేక వినతులు వచ్చాయని.. 167 దరఖాస్తులు షార్ట్ ఫాల్స్ పంపారని తెలిపారు. పరిష్కారం కావడంలేదని కొన్ని ఫిర్యాదులు వచ్చాయన్నారు. మా సమాచారం అందుకుని 30 మంది క్లయింట్లు, ప్రతినిధులు వచ్చారు. అనేక అంశాల పై ఈరోజు వారితో చర్చించాం. ఇబ్బందులు పరిష్కారం కోసం కొన్ని సూచనలు చేశాం. ఇతర రాష్ట్రాల్లో అమలు చేసిన విధానాలను కూడా కొన్ని పరిశీలించాం. కమిటీ వేసి మరింత సరళతరంగా ఉండేలా చూస్తాం. అపార్ట్‌మెంట్, విల్లాలుకొనే వారు నష్టపోకుండా చూస్తాం. ప్రకటనలు చూసి కొనేవారు మోసపోకూడదనే రెరా తీసుకు వచ్చాం. అక్కడ ఉన్న సదుపాయాలు అగ్రిమెంట్ ప్రకారం ఉన్నాయా లేదా అనేది రెరా అధారిటీ పరిశీలిస్తుంది. నాలుగైదు అంశాలు మినహా అన్ని సమస్యలు పరిష్కరించాం' అని మంత్రి వెల్లడించారు. 2016 లో రెరా చట్టం అమల్లోకి వస్తే 2017 నుంచి నిబంధనలు అమలు చేస్తున్నామన్నారు. 167 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా ఈనెలాఖరుకు పరిష్కరించాలని ఆదేశించామన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నో ఇబ్బందులు పడ్డారని.. ఇప్పుడు వీటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు. ఆఫ్ లైన్‌లో జరిగే విధానాన్ని ఆన్ లైన్‌లోకి తెస్తామన్నారు. టీడీఆర్ బాండ్‌లను తాత్కాలికంగా అన్ని చోట్లా ఆపామన్నారు. తణకు అంశంపై విచారణ పూర్తి అయ్యాక సీఎం చంద్రబాబుతో చర్చిస్తామని తెలిపారు. శుక్రవారం , శనివారం మధ్యాహ్నం మున్సిపల్ కమిషనర్‌లతో మాట్లాడానని.. ఈరోజు సాయంత్రం కూడా కాన్ఫరెన్స్ పెట్టినట్లు చెప్పారు. 822 టీడీఆర్‌లు రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈనెలాఖరులోపు వీటిని కూడా పూర్తి చేస్తామని స్పష్టం చేశఆరు. విశాఖలో అత్యధికంగా 184 టీడీఆర్‌లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ బాగా అభివృద్ధి చెందాలని.. అనుమతుల విషయంలో ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని చెప్పారు. అన్ని రకాల నిబంధనలు పరిశీలించి సరళ తరం చేస్తామన్నారు. సెంట్రల్ యాక్ట్ ప్రకారం లిబరైజ్ చేస్తున్నామని వెల్లడించారు. బిల్డర్లు కూడా నిబంధనలు పాటించి నిర్మాణాలు చేయాలని కోరుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని.. సద్వినియోగం చేసుకోవాలన్నారు. చాలా మంది బిల్డింగ్‌లు నిర్మించారని.. సెంట్రల్ యాక్ట్ ప్రకారం మార్పులను రెరా సూచనలు చేస్తుందన్నారు. బిల్డర్లకు పూర్తిగా చెల్లిస్తే రిజిస్ట్రేషన్ చేయాల్సిందే అని స్పష్టం చేశారు. డబ్బు పెండింగ్‌లో ఉన్నప్పటికీ కొంతమంది ఫిర్యాదు చేస్తున్నారన్నారు. కోర్టులో ఉన్న అంశాలు అక్కడ పరిష్కారం అయ్యాకే అనుమతి ఇస్తామని తెలిపారు. నూతననంగా విధి విధానాలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. ' రెరాపై ఫిర్యాదులు వచ్చాయనే నేను ఈరోజు పరిశీలించా. యాక్ట్‌లో లేని అంశాలు కొన్ని పెట్టినందున కొన్ని ఇబ్బందులు వచ్చాయి.

# మళ్లీ వచ్చేనా...

హైదరాబాద్,బిఆర్ఎస్ బిసి నినాదం ఎత్తుకుంది. కవిత సవాళ్లు విసురుతోంది. ఇవి నిజమూనా..అయితే..రాజకీయాల నుంచి తప్పుకుంటానంటూ కవిత సవాళ్లు చేస్తోంది. దీంతో ఆమెపై కాంగ్రెస్ ఎదురుదాడి చేస్తోంది. పదేళ్లు బిసిలను దూరం పెట్టిన ఘనులని ఎదురుదాడితో కాంగ్రెస్ విమర్శలు చేస్తోంది. రానున్న స్థానిక ఎన్నికల్లో గెలిస్తేనే..బిఆర్ఎస్ నిలుస్తుంది. లేకుంటే ఇప్పుడున్న పరిస్థితి కన్నా దారుణంగా ఉంటుంది. అందుకే బిసి నినాదాన్ని ఎత్తుకుంది. పార్టీలో ఉండేవారు జరుకోకుండా ఉండాలన్న కసరత్తు చేస్తున్నారు. ఎదురుదాడితో పాటు, రైతు భరోసా, బిసి నినాదంతో ముందుకు సాగుతున్నారు. అయితే కెసిఆర్ మారోమారు రంగంలోకి దిగాలని కేడర్ కోరుకుంటోంది. ఉద్యమం నాటి కెసిఆర్‌ను చూస్తారని అంటున్నా..ఆయన పెద్దగా కదిలి రావడం లేదు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉండదని, ఎన్నికల తరవాత గందరగోళం ఏర్పడుతుందని అంటున్నారు.రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని పదేళ్ల తమ పాలనలో తీసుకున్న చర్యలను వివరిస్తూ, ప్రజల్లోకి వెళ్లేలా ప్రచార కార్యక్రమాలను బిఆర్ఎస్ సిద్ధం చేస్తోంది. ప్రజల్ని మళ్లీ ఉద్యమ స్థాయిలో సిద్ధం చేయాలని కేటిఆర్ పట్టుదలగా ఉన్నారు. జనాల సమస్యలను దృష్టిలో పెట్టుకుని వర్కింగ్ ప్రెసిడింట్, మాజీమంత్రులు కేటీయార్, హరీష్ రావులే అడపాదడపా జనంలోకి వెళుతున్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితిని చూస్తుంటే బీఆర్ఎస్ అభ్యర్థులను జనాలు పట్టించుకుంటున్నట్లు లేదు. క్యాడర్ సహకారం లేకపోవడంతో నేతలు నిమిత్త మాత్రులుగా మగిలిపోతున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా విజయం సాధిస్తామన్న అంచనాలు తలకిందులు అయ్యాయి. దీంతో కారు క్యాడర్‌లో నిరూత్సాహం ఆవహించింది. దాన్ని పోగొట్టే ప్రయత్నంలో కేటిఆర్ పలు మీటింగ్‌లు పెట్టినా పెద్దగా ఫలితం రావడం లేదు. ఈ క్రమంలోనే స్థానిక ఎన్నికల తర్వాత రాష్ట్రంలో గందరగోళ రాజకీయాలు ఉంటాయని ఛోటామోటా నేతలు కార్యకర్తలకు సర్దిచెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూలే సూచనలు ఉన్నట్లు చెపుతున్నారు. 104 మంది ఎమ్మెల్యేలు ఉంటేనే బీజేపీ తన ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం చేసిందని, 64 స్థానాలున్న కాంగ్రెస్ ను కూల్చడం పెద్ద కష్టం కాదని సూత్రీకరిస్తున్నారు. కేటీఆర్, హరీశ్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు లాంటి నేతలు కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని, రేవంత్ రెడ్డి బీజేపీలో చేరడం ఖాయమని ప్రచారం చేసారు. ఇదంతా చూస్తుంటే పార్టీ క్యాడర్ ను , లీడర్లను కాపాడుకోవడంతో పాటు కార్యకర్తలను కాపాడుకునే వ్యూహంతోనే బీఆర్ఎస్ నేతలు ఈ మైండ్ గేమ్ కు సిద్ధమయినట్లు తెలుస్తోంది. ఎన్నికల్లో గెలవడానికి ఎలాంటి అస్త్రలనైనా ఉపయోగించేందుకు రాజకీయ పార్టీలు వెనుకాడవు. అయితే కాంగ్రెస్ పార్టీ కూలుతుందని బీజేపీ-బీఆర్ఎస్ నేతలు చెప్పడం రానున్న రోజుల్లో ఈ రెండు పార్టీల మైత్రికి ఇదేమైనా నాందియా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. బీజేపీకి ప్రధాన శత్రువు జాతీయ స్థాయిలో కాంగ్రెస్ మాత్రమే. బీఆర్ఎస్ జాతీయ పార్టీగా రిజిస్టర్ అయినా దాని ప్రభావం జాతీయ రాజకీయాల్లో ఏ మాత్రం లేదు. కాబట్టి దక్షిణాది రాష్ట్రాల్లో కాంగ్రెస్ కన్నా ప్రాంతీయ పార్టీలు ఉంటేనే బీజేపీకి లాభం. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు- మిత్రులు ఉండరన్న నానుడి బీజేపీ- బీఆర్ఎస్ కు వర్తిస్తుంది. అదే రీతిలో శత్రువు-శత్రువు మిత్రువు అన్న నానుడి కూడా ఈ రెండు పార్టీలకు వర్తిస్తుంది.

# సూపర్ సిక్స్ హామీలపై లోకేశ్ ఏమన్నారంటే..



అమరావతి,కూటమి పార్టీల ప్రధాన ఎన్నికల హామీ సూపర్ సిక్స్. కూటమి గెలిచి ఏడు నెలలు అవుతున్నా, ఈ హామీల అతీగతీ లేదని విపక్షం ఆరోపిస్తోంది. అయితే ఇప్పటికే రెండు హామీలు నెరవేర్చామని, మరో రెండు హామీలకు డేట్లు ఇచ్చామని, మిగతావి త్వరలో అమలు చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. నిజంగా సూపర్ సిక్స్ హామీల్లో రెండు అమలు అవుతున్నాయా? ఈ విషయంపై మంత్రి లోకేశ్ స్పందించారు. తమను గెలిపించిన సూపర్ సిక్స్ హామీలను కచ్చితంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు మంత్రి లోకేశ్. అయితే ఈ హామీల అమలు చేయడంలో జరుగుతున్న జాప్యానికి కారణాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు లోకేశ్.పశ్చిమగోదావరి జిల్లా ఉండి నియోజకవర్గంలో పర్యటిస్తున్న మంత్రి లోకేశ్ సూపర్ సిక్స్ హామీలపై స్పందించారు. గత వైసీపీ ప్రభుత్వం చేసిన అప్పుల వల్లే సూపర్ సిక్స్ హామీల అమలు ఆలస్యమవుతుందని చెప్పుకొచ్చారు మంత్రి. ప్రభుత్వం ప్రతి నెలా రూ.4 వేల కోట్ల లోటు బడ్జెట్ తో నడుస్తోందని చెప్పిన మంత్రి.. ఆరు గ్యారెంటీలను అమలు చేసి ప్రజలకిచ్చిన మాటను నిలబెట్టుకుంటామని తెలిపారు. ప్రస్తుతం రెండు వాగ్దానాలు అమలు అవుతున్నాయని, మరో రెండు వాగ్దానాలకు సమయం నిర్ణయించామని చెప్పారు.పశ్చిమ గోదావరి జిల్లాలో పర్యటిస్తున్న మంత్రి లోకేశ్ ఉండి, కాళ్ల, భీమవరం తదితర ప్రాంతాలను సందర్శించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. కాళ్ల మండలం పెద ఆమిరంలోని జువ్వలపాలెం రోడ్డులో ప్రముఖ పారిశ్రామిక వేత్త దివంగత రతన్ టాటా కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. పెద ఆమిరం–ఉండి రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేసిన లోకేశ్, భీమవరం ఎస్ఆర్కేఆర్ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులతో ముఖాముఖి సమావేశం నిర్వహిస్తున్నారు.

# కేవీ రావు ఎవరో నాకు తెలియదని ఈడీ అధికారులతో చెప్పా



కాకినాడ,కాకినాడ C పోర్ట్ విషయంలో ఈడీ తనను విచారించిందని వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి తెలిపారు. మొత్తం 25 ప్రశ్నలు అడిగారు. కేవీ రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈడీ దర్యాప్తు చేసింది. కేవీ రావు నాకు తెలియదని ఈడీ అధికారులతో చెప్పానని విజయసాయిరెడ్డి వెల్లడించారు. ఆయనకు, నాకు ఎలాంటి సంబంధం లేదన్నారు విజయసాయిరెడ్డి."కాకినాడ C పోర్ట్ విషయంలో కేవీ రావుకు నేను ఫోన్ చెయ్యలేదు. కేవీ రావును తిరుమలకు రమ్మని చెప్పమని చెప్పండని చెప్పా. నేను తప్పు చేస్తే ఏ శిక్షకైనా సిద్ధం. 2020 మే నెలలో నేను ఫోన్ చేశానని కేవీ రావు చెబుతున్నారు. కాల్ డేటా తీసి చూడండి. నేను కేవీ రావుకి ఫోన్ చెయ్యలేదు. కేవీ రావును ఈడీ విచారణకు పిలవండని కోరాను.రంగనాధ్ కంపెనీకి ప్రభుత్వానికి ఎవరు పరిచయం చేశారని ఈడీ ప్రశ్నించింది. నాకు సంబంధం లేదని చెప్పాను. నేను ఒక సాధారణమైన ఎంపీని మాత్రమే. శ్రీధర్ అండ్ సంతాన్ కంపెనీ ఎవరు అపాయింట్ చేశారో నాకు తెలియని చెప్పా.శరత్ చంద్రా రెడ్డితో ఉన్న సంబంధాల గురించి కూడా నన్ను ఈడీ అధికారులు అడిగారు. ఫ్యామిలీ రిలేషన్ అని చెప్పా. కాకినాడ C పోర్ట్ విషయంలో నాకు లుకౌట్ నోటీసులు ఇచ్చారు. లుకౌట్ నోటీసులపై నేను ఢిల్లీ హైకోర్టుకు వెళ్ళాను. కేవీ రావు ఇచ్చిన ఫిర్యాదు తప్పుడు కేసు అయితే నేను సివిల్ అండ్ క్రిమినల్ సూట్ వేస్తానని ఈడీకి చెప్పాను.విక్రాంత్ రెడ్డి తెలుసా అని అడిగారు. విక్రాంత్ రెడ్డితో ఎలాంటి ఆర్థిక లావాదేవీలు జరపలేదు. 22 సంవత్సరాల క్రితం జరిగిన ఆర్థిక లావాదేవీలు గురించి అడిగారు. చట్టపరమైన చర్యలు తీసుకుంటాను" అని ఈడీ విచారణ అనంతరం విజయసాయిరెడ్డి మీడియాతో మాట్లాడారు.

# లోన్ యాప్ పేరుతో రెండు కోట్ల స్కామ్.. నేరగాళ్ల ముఠా గుట్టురట్టు !

వనపర్తి , దొంగతనం చేసే చోట మాటు వేస్తారు. ఒంటరిగా ఉన్న మహిళలను టార్గెట్ చేస్తారు. తాళం ఉన్న ఇళ్లను రెక్కి చేస్తారు.. అమాయక ప్రజలను చూసి మాటలతో మోసం చేస్తారు. ఇలా ఒకటి కాదు రెండు కాదు జిల్లా వ్యాప్తంగా సైబర్ మోసం, బ్యాంక్ చోరీ ప్రయత్నం, చోరీల కేసులు నమోదు అయ్యాయి.బాధితుల పిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు దొంగల ముఠా గుట్టు రట్టు చేశారు. జిల్లా వ్యాప్తంగా ఇటీవల జరిగిన ఏడు కేసులను సాంకేతిక పరిజ్ఞానంతో చేదించి నిందితులను పట్టుకున్నారు. నిందితుల నుంచి నగదు, బంగారు ఇతర వస్తువులను స్వాదీనం చేసుకొని రిమాండుకు తరలించారు. సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ. గిరిధర్ రావు మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు.

ఏపీ, తెలంగాణలో వెయ్యి మందికి టోకరా

జల్సాలకు అలవాటుపడిన కొందరు యువకులు సులువుగా డబ్బులు సంపాదించాలని లోన్ యాప్ ద్వారా డబ్బులు ఇప్పిస్తామని అమాయకులను మోసం చేశారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో దాదాపు 1000 మందిని మోసం చేసి రూ.2కోట్లు కాజేశారు.బాధితుల పిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు ఎంతో చాకచక్యంగా వనపర్తి జిల్లాలోని గోపాల్ పేట, పానగల్, గద్వాల్ జిల్లాకు చెందిన 7మంది యువకులను పట్టుకొని వారి వద్ద నుంచి 6ఫోన్ లు, 4బైక్ లు స్వాధీనం చేసుకున్నారు. వీరిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్పీ వెల్లడించారు.

అమరచింత బ్యాంక్ దొంగతనానికి స్కెచ్

అమరచింత యూనియన్ బ్యాంక్‌ను దోచుకోవడానికి స్కెచ్ వేసిన ముఠా గుట్టు రట్టు చేశారు పోలీసులు. వనపర్తి మండలం మెంటేపల్లికి అంకిత బిటెక్ చేసింది. ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి పలువురు నుంచి రూ.18లక్షలు మోసం చేసింది. జల్సాలకు అలవాటు పడిన ఆమె ఆ డబ్బులతో గోవా, బెంగుళూరు తిరిగి ఖర్చు చేసింది. ఇక 2022లో అదే గ్రామానికి చెందిన జగదీశ్వర్ రెడ్డిని పెళ్లి చేసుకుంది.పెళ్లి తర్వాత అప్పులు అయ్యాయి. దీంతో ఎలాగైనా డబ్బులు సంపాదించాలని అదే గ్రామానికి చెందిన భాస్కర్ రెడ్డి, నాగరాజు, గణేష్ లకు డబ్బులు ఆశ చూపించారు. వాందరూ కలిసి గద్వాల్, నారాయణ పేట, మరికల్ ప్రాంతాల్లోని బ్యాంకుల్లో దొంగతానికి వెళ్లారు.వీలు పడకపోవడంతో గత నెల 27న రాత్రి అమరచింత యూనియన్ బ్యాంకు వెనుక వైపు ఉన్న కిటికీ గ్రిల్స్ ఉడగొట్టి బ్యాంకులోకి వెళ్లి లాకర్ రూం పగలగొట్టేందుకు ప్రయత్నం చేశారు. వారి ప్రయత్నం విఫలం కావడంతో సిసి కెమెరాలకు ఉన్న డీవీఆర్ ఎత్తుకెళ్లారు. బ్యాంకు చోరీ ప్రయత్నం కేసు నమోదు చేసిన పోలీసులు ఈ నెల 5న అమరచింతలో వాహనాల తనిఖీ చేస్తుండగా.. కారులో ఉన్న ఐదుగురు నేరస్తులు



పారిపోతుండగా పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద ఉన్న డీవీఆర్, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

అమాయకులే వీరి టార్గెట్

అమాయక మహిళలే వీరి టార్గెట్.. వారితో మంచిగా మాటలు కలిపి.. ఫుల్లుగా కల్లు తాగించి.. బైకులపై ఇంటికి తీసుకెళ్లి.. మత్తులో మునిగాక.. వారి ఒంటిపై ఉన్న నగలు, ఇంట్లో ఉన్న నగదు, బంగారంతో అక్కడి నుంచి ఉడాయిస్తారు.దేవరకద్ర మండలం పేరూరు గ్రామానికి చెందిన చందు, మనోహర్ లు అమాయక మహిళలను టార్గెట్ చేసుకొని దొంగతనాలకు పాల్పడ్డారు. గత నెల 29న వనపర్తిలోని తిరుమల కాలనికి చెందిన ఇద్దరు మహిళలకు బంధువులం అని ఫుల్లుగా కల్లు త్రాగించారు.వారు పడుకున్న తర్వాత ఒంటిపై ఉన్న 3 తులాల నగలు, 5వేల నగదు దొంగిలించి పారిపోయారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు ఈ నెల 5న ఆత్మకూరు మండలం పిన్నంచర్ల వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు నేరస్తులు బైక్ పై పారిపోవుతుండగా పోలీసులు పట్టుకున్నారు. వీరి నుంచి బంగారు నగలు, రూ. 5వేల నగదు స్వాధీనం చేసుకున్నారు.

7 చోరీ కేసులు చేదించిన పోలీసులు

జిల్లాలో ఇటీవల మోసాలు, చోరీ కేసులు పోలీసులకు సవాల్ గా మారాయి. ఇక జిల్లాలోని గోపాల్ పేటలో మూడు కేసులు, ఆత్మకూర్ లో రెండు, అమరచింతలో ఒకటి, వనపర్తి టౌన్ లో ఒక కేసు నమోదు అయ్యాయి. డీఎస్పీ వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో చోరీ కేసుల్లో దొంగతనాలకు పాల్పడిన నిందితులను పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ఎంతో చాకచక్యంగా పట్టుకున్నారు.కేసు చేదనలో కీలక పాత్ర పోషించిన ఆత్మకూరు సిఐ. శివ కుమార్, వనపర్తి సిఐ. కృష్ణయ్య, ఎస్ఐ లు హరిప్రసాద్ , నరేందర్,ఇతర పోలీసులను ఎస్పీ. గిరిధర్ రావు ప్రత్యేకంగా అభినంధించి, రివార్డులు అందజేశారు.

# పవన్‌కు అధిక ప్రాధాన్యం.. టీడీపీలో అంతర్మథనం!



అమరావతి,డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తూ, కోరి సమస్యలు తెచ్చుకుంటున్నామనే అంతర్మథనం టీడీపీలో మొదలైంది. ప్రభుత్వ కార్యాలయాల్లో సీఎంతో సమానంగా డిప్యూటీ సీఎం పవన్ ఫొటో పెట్టాలనే ఆదేశాలతో మొదటి తప్పు జరిగిందని టీడీపీ నేతలు వాపోతున్నారు. ఒకసారి అధికారాన్ని రుచి చూసిన జనసేన, చివరికి తమనే తినేలా వుందనే భయం టీడీపీని వెంటాడుతోంది.చాపకింద నీరులా పార్టీని బలోపేతం చేసుకోడానికి పవన్‌కల్యాణ్ లోలోపల పావులు కదుపుతున్నారని టీడీపీ నేతలు చంద్రబాబు, లోకేశ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా లోకేశ్ ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరిలో టీడీపీకి సమాచారం లేకుండానే గంజి చిరంజీవిని జనసేనలో చేర్చుకోడాన్ని ప్రత్యేక చర్చించుకున్న సంగతి తెలిసిందే.ఇప్పుడు నామినేటెడ్ పోస్టుల్లో 30 నుంచి 40 శాతం ఇవ్వాల్సిందే అని జనసేన నాయకులు డిమాండ్ చేసే పరిస్థితి వచ్చిందని టీడీపీ నేతలు మండిపడుతున్నారు. ఇప్పటికే జనసేనకు 21 ఎమ్మెల్యే, 2 ఎంపీ సీట్లు ఇవ్వడమే ఎక్కువని అనుకున్నామని, నామినేటెడ్ పోస్టుల్లో కూడా ప్రాధాన్యం ఇచ్చారని టీడీపీ నేతలు గుర్తు చేస్తున్నారు. మార్కెట్‌యార్డులు, సహకార సంఘాలు, నీటి సంఘాలు, అలాగే భవిష్యత్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సీట్లు జనసేన కోరుకుంటోందని టీడీపీ నేతలు గుర్తు చేస్తున్నారు.మిత్రపక్షమనే కారణంతో జనసేన డిమాండ్లకు తలొగ్గితే, భవిష్యత్‌లో శత్రుపక్షంగా మారే ప్రమాదం లేకపోలేదని టీడీపీ నేతలు అంటున్నారు. రాజకీయాల్లో శాశ్వత బంధాలు, అనుబంధాలు ఉండవని తెలుసుకోవాలని అగ్రనేతల దృష్టికి టీడీపీ నేతలు తీసుకెళ్లారు. ఇప్పటికే అధిక ప్రాధాన్యం జనసేన నాయకులు, కార్యకర్తలకు ఇస్తున్నా, వాళ్లు మాత్రం అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అంటున్నారు. ఇంతకు మించి జనసేన నేతలకు పనులు చేయడం, అలాగే పదవుల పంపిణీల్లో వాటా ఇస్తే కొంప ముంచుతారనే ఆందోళన టీడీపీలో కనిపిస్తోంది.

# నాగబాబు రాగానే.. మంత్రివర్గంలో భారీ మార్పులు!

హైదరాబాద్,ఇంతకూ కొణిదెల నాగబాబు ఏపీ మంత్రివర్గంలోకి ఎప్పుడు ఎంట్రీ ఇవ్వబోతున్నారు? జనసేన కార్యకర్తలను, మెగా ఫ్యాన్స్‌ను మథనపెడుతున్న ప్రశ్న ఇది. పవన్ కల్యాణ్ జనసేనానిగా పార్టీకి సర్వాధికారి అయి ఉండవచ్చు గానీ, రాష్ట్రమంతా సైలెంట్‌గా పర్యటనలు నిర్వహిస్తూ, పార్టీ అభిమానులు, కార్యకర్తలతో మమేకం అవుతూ పనిచేశారు. ఎక్కువమందితో ప్రత్యక్ష సంబంధాలు అనేది, పవన్ కల్యాణ్ కంటే నాగబాబుకు ఎక్కువ అని చెప్పినా ఆశ్చర్యం లేదు.అయితే, నాగబాబు రాష్ట్ర మంత్రివర్గంలోకి వస్తారనే విషయం ఖరారు అయింది. ప్రస్తుతం ఒక ఖాళీ కూడా ఉంది. ఆయన ఎప్పుడు వస్తారనేదే చర్చ. 2014 తర్వాత ప్రభుత్వం నడుపుతున్నప్పుడు తన కొడుకు నారా లోకేశ్‌ను మంత్రివర్గంలోకి తీసుకున్న చంద్రబాబునాయుడు, ముందుగా కేబినెట్ బెర్త్ కట్టబెట్టి ఆ తర్వాత ఎమ్మెల్సీగా సభాప్రవేశం చేయించారు.నాగబాబు విషయంలో కూడా అదే సిద్ధాంతం పాటించాలని, తర్వాత ఎమ్మెల్సీగా చేయవచ్చు గానీ, ముందుగా మంత్రిపదవి ఇవ్వాలని కార్యకర్తలు కోరుకుంటున్నారు. అయితే పవన్ ఇటీవల ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ, ఆయన ముందుగా ఎమ్మెల్సీ కావాల్సి ఉందని, తర్వాత కేబినెట్లోకి వస్తారని వ్యాఖ్యానించారు. కానీ సంక్రాంతి తర్వాత ముందుగా కేబినెట్ పదవే వరిస్తుందని విశ్వసనీయంగా తెలుస్తోంది.అమరావతి వర్గాల్లో నడుస్తున్న మరో కీలక చర్చ ఏంటంటే, నాగేంద్రబాబు కేబినెట్లోకి రావడం జరిగితే, కేవలం ఆయనకు కొన్ని శాఖలు కేటాయించడం మాత్రమే కాకుండా, యావత్ కేబినెట్లో సమూలంగా మార్పుచేర్పులు, ప్రక్షాళన ఉంటుందని పలువురు చర్చిస్తున్నారు. ముఖ్యంగా హోంశాఖ కోసం పవన్ కల్యాణ్ పట్టుబట్టవచ్చునని, దానిని తన సోదరుడు



నాగబాబుకు ఇప్పించవచ్చునని ఒక చర్చ నడుస్తోంది.ఇటీవల హోంమంత్రి వంగలపూడి అనిత సమర్థతను ప్రశ్నించేలాగా పవన్ చేసిన కీలక వ్యాఖ్యలు, తాజాగా హోం మంత్రి పేషీలో విచ్చలవిడి అవినీతి బాగోతాలు వెలుగులోకి రావడం ఈ వ్యవహారాలు అన్నీ మంత్రివర్గ సమూల ప్రక్షాళనను సూచిస్తున్నాయని పలువురు అంటున్నారు.పైగా, ఏపీ మంత్రి ఒకరు తరచూ హైదరాబాదులో తిష్టవేస్తూ గానాబజానాలతో గడుపుతూ, ఏపీ వ్యవహారాలకు సంబంధించిన సమస్త దందాలను హైదరాబాదు కేంద్రంగా నడిపిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇలాంటి వారందరినీ తక్షణం తొలగించకపోయినా, అప్రాధాన్య శాఖలు కట్టబెట్టేలా కేబినెట్ ప్రక్షాళన గురించి చంద్రబాబు ఆలోచిస్తున్నట్లు సమాచారం.అయితే ఆ ప్రక్షాళన పర్వం నాగబాబు కేబినెట్లోకి రాగానే జరుగుతుందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. మరి ఎంత త్వరగా ఆ ప్రక్షాళన మొదలవుతుందో చూడాలి.

# కేటీఆర్ చెప్పిందే జరిగింది..



హైదరాబాద్,మాజీ మంత్రి కేటీఆర్ చెప్పిందే జరిగింది. తన నివాసంలో ఏసీబీ సోదాలు జరుగుతాయని, సోమవారం ఏసీబీ విచారణకు వచ్చిన సందర్భంగా కేటీఆర్ చెప్పారు. అదే రీతిలో గచ్చిబౌలి ఓరియన్ విల్లాస్ లో ఏసీబీ అధికారులు సోమవారం సాయంత్రం సోదాలు నిర్వహించడం విశేషం. అయితే ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తారని ముందే కేటీఆర్ కు సమాచారం ఎలా చేరిందన్నది తెలియాల్సి ఉంది.ఫార్ములా ఈ కార్ రేస్ కేసుకు సంబంధించి మాజీ మంత్రి కేటీఆర్ పై ఏసీబీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. అయితే జనవరి ఆరవ తేదీన విచారణకు రావాలని కేటీఆర్ కు గతంలో ఏసీబీ అధికారులు నోటీసులు జారీ చేశారు. తనపై కేసు నమోదు కాగా హైకోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్ వేశారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి తీర్పును, ప్రస్తుతం రిజర్వ్ చేస్తున్నట్లు ప్రకటించారు. అయితే ఏసీబీ విచారణకు పూర్తిస్థాయిలో సహకరించాలని హైకోర్టు తెలిపింది.ఈ మేరకు సోమవారం ఏసీబీ కార్యాలయం వద్దకు విచారణకు వచ్చిన కేటీఆర్, తనతోపాటు న్యాయవాదులను కూడా అనుమతించాలని ఏసీబీ అధికారులను కోరారు. న్యాయవాదులను అనుమతించకపోవడంతో కేటీఆర్ అక్కడి నుండి వెనుతిరిగి వెళ్లిపోయారు. అయితే ఏసీబీ కార్యాలయం వద్ద కారులో నుండే మీడియా ప్రతినిధులతో మాట్లాడిన కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. నేడు తన నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించేందుకు పక్కా ప్లాన్ తో అడుగులు వేస్తున్నట్లు తనకు తెలిసిందన్నారు. సోదాల పేరుతో తన ఇంటిలో పలు పత్రాలను ఉంచి తనను అరెస్టు చేసేందుకు ప్రభుత్వం శతవిధాల ప్రయత్నిస్తుందని కేటీఆర్ అన్నారు.కేటీఆర్ చెప్పినట్లుగానే ఏసీబీ అధికారులు గచ్చిబౌలి ఓరియన్ విల్లాస్ లో సోమవారం సాయంత్రం సోదాలు ప్రారంభించారు. తమ విచారణలో భాగంగా ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నప్పటికీ, రహస్యంగా ఉండాల్సిన సోదాల విషయం కేటీఆర్ కు ఎలా తెలిసిందన్నది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. మొత్తం మీద కేటీఆర్ నివాసంలో ఏసీబీ సోదాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున విల్లాస్ వద్దకు చేరుకున్నారు.

## కూటమిలో వేలుపెట్టే ప్రయత్నంలో జగన్

భీమవరం,కూటమిలో మిస్ఫైర్, క్రాస్ ఫైర్, విడాకులు వంటివి ఉండవని ఆంధ్రప్రదేశ్ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. అయితే కూటమిని విడదీసే పనిలో సైకో వైఎస్ జగన్ ఉన్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో బూత్ లెవెల్ నుంచి జాతీయ స్థాయి వరకూ మనమందరం అప్రమత్తంగా ఉండాలన్నారు. సోమవారం పశ్చిమ గోదావరి జిల్లాలో మంత్రి నారా లోకేష్ పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఇటీవల తండ్రిని కోల్పోయిన కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మను ఆయన నివాసంలో నారా లోకేష్ పరామర్శించారు. అనంతరం కూటమిలోని పార్టీ శ్రేణులతో మంత్రి నారా లోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ప్రతీ నెల నాలుగు వేల కోట్ల రూపాయిల లోటుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నడుస్తోందన్నారు. రాష్ట్రాభివృద్దే ధ్యేయంగా తమ ప్రభుత్వం పాలన సాగిస్తుందని చెప్పారు. గత సైకో పాలనలో రాష్ట్రం పూర్తిగా వెనుకబడిందని విమర్శించారు. వంద సంవత్సరాల వెనక్కి పోయిందని ఆయన సోదాహరణగా వివరించారు. ప్రధాని నరేంద్ర మోదీ.. దేశాభివృద్ధి కోసం పాటుపడుతోన్నారని పేర్కొన్నారు. మీ సమస్యలు ఏమైనా ఉంటే తనకు చెప్పాలని ఆయన కూటమిలోని పార్టీ శ్రేణులకు సూచించారు. అలాగే మీరు తనతో సమన్వయం చేసుకోండి.. లేకుంటే.. మీతో తానే సమన్వయం చేసుకుంటానని వారికి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అంతేకానీ విడాకులు లాంటివి మాత్రం ఉండవని కుండ బద్దలు కొట్టారు. గత ఎన్నికల్లో 94 శాతం సీట్లు ఎన్డీయే కూటమి సాధించిందని చెప్పారు. గత ఐదు సంవత్సరాలు రాష్ట్రాన్ని సైకో పాలించాడని మంత్రి నారా లోకేశ్ తెలిపారు.

# భారతదేశానికి వ్యతిరేకంగా ట్రూడో ఆరోపణలు : పతనానికి మలుపు?



సెంట్రల్ డెస్క్:కెనడా ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో ప్రస్తుతం తీవ్ర రాజకీయ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితి ఆయన రాజీనామాకు దారితీయవచ్చు. లిబరల్ పార్టీలో ఒంటరిగా మారిన ట్రూడో, క్షీణిస్తున్న ఆర్థిక వ్యవస్థ, పార్టీలో పెరుగుతున్న అసమ్మతి వంటి దేశీయ సమస్యల నుంచి దృష్టిని మళ్లించేందుకు భారతదేశంపై ఆరోపణలు చేశారని ఆరోపణలు వచ్చాయి.గత ఏడాది నుండి, సీన్ కాసే మరియు కెన్ మెక్డొనాల్డ్ వంటి పలువురు లిబరల్ ఎంపీలు ట్రూడో నాయకత్వంపై అసంతృప్తిని బహిరంగంగా వెల్లడించారు. ట్రూడో రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ 20 మంది కంటే ఎక్కువ మంది ఎంపీలు సంతకం చేసినట్లు నివేదికలు తెలుపుతున్నాయి.డిసెంబరులో ఉప ప్రధాన మంత్రి మరియు ఆర్థిక మంత్రిగా క్రిస్టియా ఫ్రీలాండ్ రాజీనామా చేయడం, ట్రూడో ప్రభుత్వానికి మరో భారీ దెబ్బగా మారింది. ట్రూడో విధానపరమైన నిర్ణయాలపై విభేదాల కారణంగా ఫ్రీలాండ్ తన పదవిని వదిలారని సమాచారం."ప్రతి కుటుంబంలో జరిగే తగాదాల్లాగే, మేము కూడా మన మార్గాన్ని కనుగొంటాము," అని ట్రూడో చెప్పారు. కానీ ఫ్రీలాండ్ తన రాజీనామా లేఖలో ట్రూడో నాయకత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.కెనడాలో ఇటీవలి ఉప ఎన్నికలలో లిబరల్ పార్టీకి వచ్చిన నష్టాలు, జగ్మీత్ సింగ్ నేతృత్వంలోని ఎన్డీపి వంటి మిత్రపక్షాలు ప్రభుత్వం వ్యతిరేకంగా తీర్మానం ప్రవేశపెట్టే అవకాశాన్ని బలపరిచాయి.జస్టిన్ ట్రూడో రాజీనామా చేస్తే, లిబరల్ పార్టీకి ప్రధాన సమస్య ఆయన స్థానంలో ఒక ప్రజాదరణ పొందిన నాయకుడిని నియమించడం. డొమినిక్ లెబ్లాంక్, మెలానీ జోలీ వంటి వ్యక్తులు ప్రధానమైన నాయకత్వ అభ్యర్థులుగా పరిగణించబడుతున్నారు.భారతదేశంపై ఆరోపణలు: ప్రత్యర్థుల వ్యూహం?2023 సెప్టెంబరులో ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యకు భారతదేశం బాధ్యత వహించిందని ట్రూడో ఆరోపించడం, భారత్–కెనడా సంబంధాలను మరింత చల్లబరచింది. అయితే, భారత్ ఈ ఆరోపణలను ఖండించింది.నిజ్జర్ హత్య కేసులో తగిన ఆధారాలు అందించడంలో కెనడా విఫలమైంది అని విమర్శకులు పేర్కొన్నారు. ట్రూడో ఆరోపణలు భారతదేశం విమర్శలను ఎదుర్కోవడానికి తీసుకున్న వ్యూహం అని, ఇది కెనడాలో రాజకీయ ప్రయోజనాలను బలపరచే యత్నం అని భావిస్తున్నారు.ఈ ఆరోపణలు ట్రూడో కోసం విపరీత ప్రతికూలతను సృష్టించాయి, మరియు ఆయన పాలనకు కష్టసాధ్యంగా మారుతున్నాయి.

## సంగారెడ్డి జిల్లాలో దారుణం..సాఫ్ట్‌వేర్ దంపతుల ఆత్మహత్య

సంగారెడ్డి,సంగారెడ్డి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ దంపతులు ఆత్మహత్య చేసుకోవడం స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. సందీప్, కీర్తి అనే దంపతులు కుటుంబ కలహాలతో విరక్తి చెంది బలవన్మరణానికి పాల్పడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com